మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 28 గురువారం | నవంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 73
Navabhoomi daily fallows..




# ఈవీఎంలపై 'ఇండియా' పోరుబాట

- మరో జోడోయాత్రలా ఉద్యమం
- మహా ఎన్నికల్లో మహాయతి గెలుపు
- నమ్మశక్యం కాని ఫలితాలపై అఘాడీ ఆందోళన
- ఈవీఎంలలో మాయ వల్లే మహాయతి గెలిచిందనే
- ఇండియా కూటమిలో అనుమానాలు
- దేశవ్యాప్తంగా ఈవీఎంలపై ఆందోళనలకు సిద్ధం
- బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలకై డిమాండ్లు

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ఇటీవలే మహారాష్ట్ర, జార్కండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాల్లోనూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆ కూటమి ఎన్నో ఆశలు పెట్టుకుంది.ఇటీవలే మహారాష్ట్ర, జార్కండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాల్లోనూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆ కూటమి ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ.. అనూహ్యంగా మహారాష్ట్రలో ఊహించని ఫలితాలు వచ్చాయి. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి బంపర్ మెజార్టీతో విజయం సాధించింది. 288 అసెంబ్లీ సీట్లలో ఏకంగా 235 సీట్లతో మహాయుతి కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ప్రతిపక్షంలోని అఘాడీ కూటమికి అతి కష్టమ్మీద 49 సీట్లు మాత్రమే





# నిద్రపోతున్నారా..!

- తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు సీరియెస్
- విద్యా,ఆరోగ్య శాఖపై హైకోర్టు మండిపాటు
- మాగనూరు జడ్పీ పాఠశాలలో పక్షంరోజులుగా మధ్యాహ్న భోజనం వికటిస్తోంది..
- విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు..స్పందించరా?
- కోర్టు జోక్యం చేసుకుంటే తప్ప,కదలిక రాదా!

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

అధికారులు నిద్రపోతున్నారా? : తెలంగాణ హైకోర్టు సీరియస్ తెలంగాణ ప్రభుత్వంపైనా, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ అధికారులపైనా ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వంపైనా, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ అధికారులపైనా ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అని మండిపడింది. కోర్టులు ఆదేశాలు ఇచ్చే

# అప్పుల్లో గ్రామీణ భారతం ఫస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలో మారుతున్న ఆర్థిక పరిస్థితులు, ఆదాయాలు ప్రజలపై విభిన్నమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఈ డైనమిక్స్ మారటం కొంత ఆందోళనకు దారితీస్తోంది. ఈ క్రమంలో దేశంలోని ప్రజల రుణాల గురించి ప్రభుత్వం నిర్వహించిన తాజా సర్వే షాకింగ్ విషయాలను బయటపెట్టింది. వివరాల్లోకి వెళితే.. సాధారణంగా గ్రామీణ ప్రజలు ఎక్కువగా సేవింగ్స్ పై మ్నొగ్గుచూపుతుంటారు. వీరు ఖర్చులను తక్కువగా ఉండేలా చూసుకుంటుంటారు. అయితే పట్టణ ప్రాంతాల్లో జీవనశైలి, నగరంలో ఉండే ఖర్చులతో పాటు అవసరాల కారణంగా ఇక్కడ నివశించే ప్రజలు సహజంగా అప్పులు తీసుకునేందుకు కొంత ఎక్కువగా సుముఖంగా ఉంటారు. అప్పులు తీసుకునే ధోరణి నగరాల్లో కంటే గ్రామీణ ప్రజల్లో అధికంగా ఉన్నట్లు షాకింగ్ రిపోర్టు ప్రభుత్వ సర్వేలో వెలుగులోకి వచ్చింది. గణాంకాలను పరిశీలిస్తే ప్రతి లక్ష మంది ప్రజల్లో గ్రామాల్లో 18,714 మందికి రుణాలు ఉండగా.. పట్టణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 17,442గా ఉందని సమగ్ర వార్షిక మాడ్యులర్ సర్వే 2లో

# మతం మారితే రిజర్వేషన్లు ఉండవ్

- ఉద్యోగాల రిజర్వేషన్ల కోసం మతం మారిన వారికి సుప్రీం ఝలక్
- రిజర్వేషన్ల కోసం మతం మారడం రాజ్యాంగాన్ని మోసగించడమే

**న్యూఢిల్లీ-నవభూమి:**సుప్రీంకోర్టు సంచలనం దీంతో ఉద్యోగాల రిజర్వేషన్ల కోసం మతం వారికి తీర్పు ఝలక్ ఇచ్చినట్లయింది. మతం మారడంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. రిజర్వేషన్ల కోసం మతం మార్చుకోవడం రాజ్యాంగాన్ని మోసగించడమేనని తేల్చిచెప్పింది. దీంతో ఉద్యోగాల రిజర్వేషన్ల కోసం మతం వారికి తీర్పు ఝలక్ ఇచ్చినట్లయింది. హిందూ మతంలో ఉండి వివక్ష ఎదుర్కొంటున్న వెనుకబడిన, అణగారిన కులాలకు చెందిన వారి ఉన్నతి కోసం రిజర్వేషన్లను ప్రవేశపెట్టారు. వారి కట్టుబాట్లు, వారి ఆచార వ్యవహారాల -2లో

# రాజ్యసభకు నాగబాబు?



**అమరావతి-నవభూమిబ్యూరో**

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఏపీ నుంచి ఖాళీ అయిన మూడు స్థానాలకు కూట మి నుంచి అభ్యర్థుల ఎంపిక పైన దాదాపు ఒక నిర్ణయానికి వచ్చారు. వైసీపీ నుంచి ఖాళీ చేసిన ముగ్గురు అభ్యర్థుల స్థానాల భర్తీకి ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. రాజీనామా చేసిన ముగ్గురూ బీసీ వర్గానికి చెందిన వారు కావటంతో కూటమి నేతలు ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నారు. తొలుత నాగబాబు రాజ్యసభ ఖాయమని భావించినా.. ఢిల్లీ జోక్యంతో ఏపీ నుంచి ఎంపికయ్యే సభ్యుల విషయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు వచ్చాయి. ముగ్గురి ఎంపిక ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభకు ఎంపిక కావాల్సి ఉంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీ చేయటంతో ఈ మూడు స్థానాలు దక్కేదెవరికనే చర్చ మొదలైంది. తొలి నుంచి కూటమిలో ఉన్న మూడు పార్టీలకు మూడు స్థానాలు పంచుకుంటాయని అంచనాలు ఉన్నాయి. జనసేన నుంచి మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రముఖంగా వినిపించింది. గత ఎన్నికల్లో నాగబాబు అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేస్తారని తొలుత భావించినా.. బీజేపీ అభ్యర్థనతో ఆ సీటు సీఎం రమేశ్ కు కేటాయించారు. దీంతో, నాగబాబుకు రాజ్యసభ ఖాయమని భావించారు. అయితే, ఇప్పుడు కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. "సుహాసినికి చంద్రబాబు కీలక పదవి – తారక్ కు చెక్..!!" టీడీపీ జనసేన నుంచి ప్రస్తుతం భర్తీ చేయాల్సిన మూడు స్థానాల్లో బీదా మస్తాన రావుకు తిరిగి టీడీపీ నుంచి రాజ్యసభకు ఎంపిక చేయటం ఖాయమైంది. ఆ హామీతోనే మస్తాన రావు వైసీపీకి -2లో




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్
గురువారం
28 । నవంబర్ । 2024

# జయశ్రీ టెక్నో సొల్యూషన్స్‌కు బెస్ట్ ఎంప్లాయర్ బ్రాండ్ అవార్డు




**హైదరాబాద్-నవ భూమి** :తెలంగాణ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024లో భాగంగా జయశ్రీ టెక్నో సొల్యూ షన్స్ బెస్ట్ ఎంప్లాయర్ బ్రాండ్ అవార్డు గెలుచు కుంది. హై ద రా బా ద్ బేగంపేటలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎంప్లాయిర్ బ్రాండింగ్ ఇన్‌స్టిట్యూట్ అండ్ వరల్డ్ హెచ్‌ఆర్డీ కాంగ్రెస్ సంయుక్తంగా ఈ అవార్డును ప్రదానం చేశాయి.
ఈ సందర్భంగా ఉద్యోగుల అభివృద్ధి, వినూత్నత, ఆదర్శవంతమైన మానవ వనరుల విధానాల కోసం జయశ్రీ టెక్నో సొల్యూషన్స్ సంస్థ చేస్తున్న కృషిని నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఫణి కిశోర్ చిలుకూరి మాట్లాడుతూ.. "మా ఉద్యోగుల పట్ల మేము కట్టుబడి ఉన్న నిబద్ధతకు ఈ గుర్తింపు సాక్ష్యంగా నిలుస్తోంది. ఉద్యోగుల్లో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పడానికి చేసిన కృషికి ఈ పురస్కారం లభించడం మాకు గౌరవంగా ఉంది." అని అన్నారు. ఈ విజయానికి తమ ఉద్యోగుల నిబద్ధత, విశ్వాసం ప్రధాన కారణమని ఫణి కిశోర్ చిలుకూరి తెలిపారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న తమ కార్యాలయాల్లో నైపుణ్య ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.




## కాంగ్రెస్ నేత వీహెచ్ కారును ఢీకొట్టిన వాహనం



**హైదరాబాద్-నవభూమి:** కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) కారును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. హైదరాబాద్ అంబర్‌పేటలో వీహెచ్ ఇంటి ముందు పార్క్ చేసిన కారును బుధవారం తెల్లవారుజామున దుండగులు ఓ వాహనంతో ఢీకొట్టి ధ్వంసం చేశారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.
వీహెచ్ ఫిర్యాదుతో అంబర్‌పేటలోని ఆయన నివాసానికి వచ్చిన పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అక్కడి సీసీ కెమెరాలను పరిశీలించారు. కారు నంబర్ ప్లేట్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా, ఈ ఘటనపై వీహెచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి అని వీహెచ్ తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మెట్రోరైల్ తరహాలో బస్సుల్లో సీట్లు



**హైదరాబాద్-నవభూమి:** ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సుల్లో మెట్రో రైల్ తరహాలో సీట్లు అందుబాటులోకి తెచ్చారు. బస్సుల్లో సాధారణంగా ఉండే సీట్ల తరహా కాకుండా నాన్‌ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల్లో సగం వరకు రెండువైపులా అడ్డవరుసగా సీట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మధ్యభాగంలో ఎక్కువమంది ప్రయాణికులు నిలబడవచ్చని అధికారులు చెబుతున్నారు. మహాలక్ష్మి తర్వాత సిటీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ రెండింతలు పెరిగిన నేపథ్యంలో కొత్తగా వచ్చే బస్సుల్లో సీట్ల క్రమాన్ని మార్చుతున్నారు. ఈ తరహా సీట్లతో ప్రయాణికులు ముందుకు వెళ్లడం, వెనక్కు రావడం కూడా సులభంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## ఎముకలు కొరికే చలి సిర్పూర్(యు)లో 8.4డిగ్రీలు



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రాన్ని చలి వణికిస్తోంది. అతి శీతల గాలుల ధాటికి చిన్నా, పెద్దా అందరూ వణుకుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు సైతం గణనీయంగా పడిపోతుండటంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. సాయంత్రమైతే చాలు చలి ఎముకల్ని కొరికేస్తుంది. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో సోమవారం రాత్రి రాష్ట్రంలోనే అత్యల్పంగా 8.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.2 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో 9.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యా యి. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ చలిపంజా విసురుతోంది.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సీరియల్ కిల్లర్

**హైదరాబాద్-నవభూమి:** ఆదివారం (నవంబర్ 25న) ఉదయం సికింద్రాబాద్‌లోని ఓ రైలులోని వికలాంగుల పెట్టెలో మహిళ మృతదేహం కనిపించటం సర్వత్రా కలకలం రేపిన సంగతి తెలిసిందే. అయితే.. ఆ మహిళను ఎవరు హత్య చేశారని పోలీసులు ఆరా తీయగా.. విస్తుపోయే విషయాలు బయటికివచ్చాయి. హత్య చేసిన వ్యక్తి ఓ సైకో కిల్లర్‌గా గుర్తించిన పోలీసులు.. నిందితున్ని సోమవారం (నవంబర్ 26న) పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్‌లోని మహిళను తానే హత్య చేసినట్లు కరమ్‌వీర్ అంగీకరించాడు. ఈ విషయాన్ని సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులకు వల్సాద్ పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో.. నిందితున్ని పీటీ వారెంట్‌పై హైదరాబాద్ తీసుకొచ్చేందుకు నగర పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే.. ఈ సైకో కిల్లర్‌ను గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు పట్టుకుని విచారించగా.. నిందితుని గురించి సంచలన విషయాలు వెలుగులులోకి వచ్చాయి. నిందితులని స్టోరీ క్రైం థ్రిల్లర్ సినిమాను మించిపోయేలా ఉంది. ఆ వివరాలను పోలీసులు వెల్లడించారు. ఈ సంవత్సరంలో అక్టోబర్ 17 నుంచి నవంబర్ 24 మధ్య 35 రోజుల వ్యవధిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో సంచరిస్తూ ఐదు రాష్ట్రాల్లో ఐదు మర్డర్లు చేసిన ఈ సైకో కిల్లర్ పేరు.. భోలో కరమ్‌వీర్ జాట్ అలియాస్ రాహుల్. హర్యానాలోని రోహ్తక్‌లో ఉన్న మోక్రాఖాస్ స్వస్థలం. గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే పలు నేరాలు చేసినట్టుగా సమాచారం. హర్యానాకు చెందిన కరమ్‌వీర్‌కు చిన్నతనంలోనే ఎడమ కాలికి పోలియో సోకింది. మరోవైపు.. చిన్నతనం నుంచే ఒంటరిగా ఉంటూ, విచిత్రంగా ప్రవర్తించేవాడు. దీంతో.. కుటుంబం కూడా కరమ్ వీర్‌ను దూరం పెట్టింది. ఐదో తరగతితో చదువు మానేసిన కరమ్‌వీర్.. మొదట లారీ క్లీనర్‌గా పని చేసేవాడు. ఈ క్రమంలోనే.. డ్రైవింగ్ కూడా నేర్చుకున్నాడు.
అయితే.. పోలియో ఉండటంతో కరమ వీర్‌ను ఎవరూ డ్రైవర్‌గా పెట్టుకోలేదు. దీంతో హైవేల్లో ఉండే దాబాల్లో పనిచేస్తూ.. అక్కడ పార్క్ చేసే లారీలను ఎత్తుకెళ్లడం ప్రారంభించాడు. అలా మెల్లిగా నేరాల బాటపట్టిన కరమ్ వీర్.. చోరీలు, కిడ్నాప్‌లు చేస్తూ ప్రొఫెషనల్‌గా మారిపోయాడు. రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో చేసిన నేరాలకు గానూ.. కరమ్ వీర్ మీద సుమారు 13 కేసులు నమోదైనట్టు పోలీసులు గుర్తించారు. ఈ ఏడాది మే వరకు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైల్లో ఉన్న కరమ్‌వీర్.. బెయిల్‌పై విడుదలై బయటకు వచ్చిన కరమ్ వీర్ రూట్ మార్చాడు. రైళ్లల్లో దివ్యాంగుల కోసం చివరలో ఉండే బోగీలపై కన్నేసిన కరమ్ వీర్.. సీరియల్ కిల్లర్‌గా మారాడు. రైళ్లలో దివ్యాంగుల బోగీలో ప్రయాణిస్తూ.. అందులో ఉన్న మహిళా ప్రయాణికులపై అత్యాచారం చేసి హత్యలు చేయటం, దోపిడికి పాల్పడి వారిని హతమార్చటం మొదలుపెట్టాడు. అక్టోబర్ 17వ తేదీన కరమ్ వీర్ తొలి హత్య చేశాడు.

# పిల్లలు చనిపోతే కానీ స్పందించరా.. హైకోర్టు ఫైర్ ..



**హైదరాబాద్-నవభూమి:** మాగనూర్ జడ్పీ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కల్తీపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించింది. ఇది చాలా సీరియస్ అంశమని పేర్కొంది. పిల్లలు చనిపోతే కానీ స్పందించరా? అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడింది. ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని ఫైర్ అయింది.

**ఆదేశాలు ఇస్తేనే పనిచేస్తారా? ..**

ఈ సంఘటనపై వారంలో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకు? హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? లేదంటే పని చేయరా? అని ప్రశ్నించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో హాజరవుతారని తెలిపింది. అధికారులకు కూడా పిల్లలున్నారు కదా.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. భోజన విరామం తర్వాత ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అందిస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించడం లేదంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ భోజనం వికటిస్తోందని సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు.

# జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్-నవభూమి:** నగరంలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమలో మంగళ వారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. మంటలను అదుపుచేసేం దుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. పాలిథిన్ సంచులు తయారయ్యే ఎస్ఎస్‌వి ఫ్యాబ్ పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. రాత్రి దాదాపు 1గంట ప్రాంతంలో మూడంతస్తుల భవనం 75 శాతం కూలింది. కింది అంతస్తులో భారీ మొత్తంలో ప్లాస్టిక్‌కు సంబంధించిన ముడి సరుకు ఉంది. నిన్నటి నుండి మంటలను అదుపుచేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం వరకు మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేస్తున్నారు. పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. భారీ మంటల దాటికి పూర్తిగా కాలీ.. మొత్తం నాలుగు అంతస్థుల భవనం కూలిపోయింది. ఇంకా పరిసర ప్రాంత వాసులు భయం గుప్పిట్లో ఉన్నారు. కాగా నగరంలోని జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సదరు పరిశ్రమ యాజమాన్యంతోపాటు స్థానికులు వెంటనే స్పందించి.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఆరు ఫైరింజన్లతోపాటు 20 వాటర్ ట్యాంకర్లతో అగ్నిమాపక సిబ్బంది.. ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే పరిశ్రమలో మంటలు భారీగా ఎగసి పడుతున్నాయి. దాదాపు నాలుగు గంటలుగా వాటిని అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. కానీ సాధ్యం కావడం లేదు. ఆ క్రమంలో మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు వారు మరింత శ్రమిస్తున్నారు. మరోవైపు భారీగా మంటలు ఎగసిపడుతుండడంతో.. ముందస్తు చర్యల్లో భాగంగా పరిసర ప్రాంతంలోని ప్రజలను అగ్ని మాపక సిబ్బంది ఖాళీ చేయిస్తున్నారు.
మరోవైపు అగ్ని మాపక శాఖ నిర్లక్ష్య వైఖరిపై స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రమాదంపై ఫిర్యాదు అందిన వెంటనే రెండు ఫైరింజన్లు మాత్రమే ఘటన స్థలానికి చేరుకున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో మంటలు రెండో అంతస్తుకు సైతం వ్యాపించాయని వారు వివరిస్తున్నారు. ఆ తర్వాత మరిన్ని ఫైరింజన్లు వచ్చినా.. మంటలను మాత్రం అదుపులోకి తీసుకు రాలేక పోయారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే.. మంటలు అదుపులోకి తీసుకు వచ్చేందుకు గంటలు గంటలుగా ప్రయత్నిస్తున్న.. అవి విఫలం కావడంతో అగ్నిమాపక సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అదీకాక ఈ ఫ్యాక్టరీలో వేస్టేజ్ చాలా ఉందని.. అందువల్ల అగ్నికీలలు అదుపులోకి రావడం లేదనే వాదన స్థానికంగా వినిపిస్తోంది. అయితే జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్, స్థానికులు సహాయంతో అగ్నిమాపక సిబ్బంది మరికొన్ని గంటల్లో మంటలు అదుపులోకి తీసుకు వచ్చే అవకాశముందని తెలుస్తోంది. అయితే ఈ అగ్ని ప్రమాదంలో ఎవరైనా మరణించారా.. ఎవరికైనా గాయాలయ్యాయా.. అనే విషయం మాత్రం వెల్లడికాలేదు. ఈ ప్రమాదానికి గల కారణాలు కూడా తెలియ రాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా ఈ ప్రమాదం.. షార్ట్ సర్క్యూట్ కారణంగానా? లేకుంటే మానవ తప్పిదమా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

## ఈవీఎంలపై 'ఇండియా' పోరుబాట

(1వపేజీ తరువాయి)వచ్చాయి. దీంతో ఇప్పుడు మహావికాస్ అఘాడీ దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగేందుకు సిద్ధమైంది. ఈ ఫలితాలు నమ్మశక్యంగా లేవని ఆరోపిస్తోంది. ఈ ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. అందువల్లే తాము ఓడిపోయామని, లేదంటే తప్పకుండా తమ కూటమి అధికారంలోకి వచ్చేదే అని అంటున్నారు. మహావికాస్ అఘాడీ కూటమిలో భాగమైన కాంగ్రెస్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓటమి చెందిన స్థానాల్లో బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.
ఈ మేరకు నిరసనలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందుకు దేశ, రాష్ట్రస్థాయిలో లీగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నాయి. అటు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపైనా కోర్టును ఆశ్రయించాలని కూటమి నేతలు సిద్ధం అయ్యారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో ఎలా అయితే భారత్ జోడో యాత్ర జరిగిందో.. అదే తరహాలో దేశవ్యాప్తంగా ఈవీఎంలకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు.. హర్యానా ఎన్నికల ఫలితాల తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసింది. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్ షేర్ లభించింది. దాంతో అన్ని సర్వేలు కూడా కాంగ్రెస్ కూటమి గెలుపు ఖాయమని నివేదికలు వెల్లడించారు. కానీ.. అక్కడ కాంగ్రెస్ బోల్తాపడింది. అక్కడ కూడా ఈవీఎం మిషిన్లను ముందుగానే హ్యాక్ చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నవన్నీ కూడా నిరాధార ఆరోపణలే అని కేంద్ర ఎన్నికల కమిషన్ కొట్టేసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపి 86 స్థానాలలో పోటీ చేస్తే కేవలం పది సీట్లను మాత్రమే కైవసం చేసుకుంది. దాంతో ఈ ఫలితాల పట్ల శరద్ పవార్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఓడిపోయిన తమ పార్టీ అభ్యర్థులను వీవీ ప్యాట్ స్లిప్స్ ధ్రువీకరణ చేయాలని సూచించారు. 101 స్థానాల్లో పోటీచేసిన కాంగ్రెస్ కేవలం 16 సీట్లలోనే గెలుపొందింది. ఉద్ధవ్ శివసేన 95 సీట్లకు గాను 20 స్థానాల్లో గెలిచింది. ఈ క్రమంలో తమ పరాభావానికి ఈవీఎంలే కారణమని ఆయా పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇందుకోసం కోర్టులో పోరాడేందుకు కాంగ్రెస్, ఎన్సీపీ, ఎస్పీ, ఎస్ఎస్, యూబీటీ లీగల్ టీమ్స్ ఏర్పాటు చేస్తున్నాయి. అయితే.. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న కూటమి.. జార్కండ్‌లో విజయంపై మాత్రం ఎలాంటి సందేహాలు లేవని చెప్తుండడం గమనార్హం.

## రాజ్యసభకు నాగబాబు?

రాజీనామా చేసారు. మూడు స్థానాల్లో బీసీలకు ఇవ్వకపోతే విమర్శలు వచ్చే అవకాశం ఉందని కూటమి నేతలు భావిస్తున్నారు. దీంతో, బీదాకు ఖాయమని చెబుతున్నారు. ఇదే సమయంలో టీడీపీ నుంచి ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో మాజీ ఎంపీ గల్లా జయదేవ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జయదేవ్ అభ్యర్థిత్వం పైన పవన్ సైతం అంగీకారం తెలిపారని సమాచారం. ఇదే స్థానాన్ని కంభంపాటి రామ్మోహన్ సైతం ఆశిస్తున్నారు. అదే విధంగా సానా సతీశ్ పేరు ప్రముఖంగా రేసులోకి వచ్చింది. అటు టీడీపీ, జనసేన ముఖ్య నేతల నుంచి సానా సతీశ్ కు మద్దతు లభిస్తోంది.

## నిద్రపోతున్నారా..!

(1వపేజీ తరువాయి)వరకు కూడా స్పందించరా? అని ప్రశ్నించింది. తెలంగాణలోని నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ పాఠశాలలో గత పది హేను రోజులుగా చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనం వికటిస్తోంది. దీంతో విద్యార్థులు అనారోగ్యానికి గురై.. ఆసుపత్రుల పాలవుతున్నారు. సుప్రీంకోర్టు సంచలనం తాజాగా మంగళవారం కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. అదేవి ధంగా కోర్టు కూడా పత్రికల్లో వచ్చిన వార్తలను సుమోటో విచారణకు స్వీకరించింది. తాజాగా బుధవారం ఆయా పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు.. మధ్యాహ్నం భోజనం కల్తీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే ఏం చేస్తున్నారని అధికారులను నిలదీసింది. అంతేకాదు .. నిద్రపోతున్నారా? నిద్ర నటిస్తున్నారా? అని నిప్పులు చెరిగింది. కాగా, ఈ సందర్భంగా స్పందించిన ప్రభుత్వ న్యాయవాది.. వివరాలు సమర్పించేందుకు వారం రోజులు గడువు కావాలని కోరారు. ఈ సమయంలో కోర్టు మరింత ఆగ్రహం వ్యక్తంచేస్తూ.. తమాషాగా ఉందా? వారం రోజులసమయం ఎందుకు అని ప్రశ్నించింది. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి ఒక్క గంటసమయం సరిపోతుందని, మహా అయితే ఒక్కరోజు సరిపోతుందని వ్యాఖ్యానించింది. అయినప్పటికీ న్యాయవాది వారం రోజులు కావాలని పదే పదే కోరడంతో హైకోర్టు సమ్మతించింది. అయి తే.. తాము ఆదేశాలు ఇస్తేనే పనిచేసేలా ఉన్నారని, లేకపోతే నిద్రపోయేలా ఉన్నారని వ్యాఖ్యానించింది. సంబంధత అధికారులకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరించింది. అధికారులకు కూడా పిల్లలున్నారని, పేద పిల్లల పట్ల మానవత్వం చూపించలేక పోతున్నారా? అని నిలదీసింది. ఈ ఘటన అనంతరం కలెక్టర్.. సంబంధితపాఠశాలను సందర్శించేందుకు వెళ్లడం గమనార్హం.

## హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ మెట్రో, 20 స్టేషన్లు..

**హైదరాబాద్-నవభూమి:** విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రజారవాణా సౌకర్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణను చేపట్టింది. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్కార్.. మొత్తంగా ఆరు కారిడార్లతో 116.4 కిలో మీటర్ల విస్తరించేందుకు ఇప్పటికే ప్రణాళిక రచించారు. ఇప్పటికే ఐదు కారిడార్ల డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి కూడా పంపించారు. ఐదు కొత్త కారిడర్లలో నాగోల్- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్- కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్- పటాన్‌చెరు, ఎల్బీనగర్- హయత్‌నగర్ మార్గాల్లో మెట్రో విస్తరణ చేపడుతున్న విషయం తెలిసిందే. కాగా.. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ మెట్రో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు.. నాగోలు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు నిర్మిస్తున్న మెట్రో మార్గంపైనే అందరి దృష్టి ఉంది. ఈ మార్గంలో మొదట 24 స్టేషన్లు నిర్మించాలనుకున్న సర్కార్.. ఇప్పుడు 4 స్టేషన్లు తగ్గించి 20 మెట్రో స్టేషన్లు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. అయితే.. ఈ మార్గంలోనే ఎయిర్‌పోర్టు సమీపంలో 1.06 కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ మెట్రో మార్గం నిర్మించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా.. ఇప్పటివరకు ఒకేలా ఉన్న మెట్రో.. రెండో దశలో ఓవైపు డబుల్ డెక్కర్, మరోవైపు అండర్ గ్రౌండ్ మెట్రోలతో ప్రయాణికులకు వినూత్న అనుభూతిని కల్పించేందుకు సిద్ధమవుతోంది.

## అప్పుల్లో గ్రామీణ భారతం ఫస్ట్

(1వపేజీ తరువాయి)నివేదిక వెల్లడించింది. దీనిని 2022-23 జాతీయ నమూనా సర్వే డేటా ఆధారంగా రూపొందించారు. దేశంలో ప్రతి లక్ష మందికి 18,322 మంది రుణగ్రస్తులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో సంస్థాగత, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ మార్గాల ద్వారా తీసుకున్న రుణాలు ఉంటాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామాల్లోనే రుణాలు తీసుకునే వారి సంఖ్య స్త్రీ-పురుషులు ఇద్దరిలో ఎక్కువగానే కనిపిస్తుందని నివేదిక ద్వారా వెల్లడైంది. అలాగే గ్రామాల్లో వ్యవసాయం లేదా పెళ్లిళ్లు వంటి ఇతర అనేక కరణాలకు తెలిసినవారి వద్ద నుంచి ప్రామిసరీ నోట్లు రాసి డబ్బు తెచ్చుకుంటుంటారు. ఈ డేటా అందుబాటులో ఉండదు కాబట్టి గణాంకాలు తక్కువగా ఉన్నాయి. వీటిని కూడా పరిగణిస్తే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు మరింత దారుణంగా ఉండొచ్చని అంచనావేయబడుతోంది. 3 గ్రామాల్లోని ప్రతి లక్ష మంది మహిళల్లో 13,016 మంది మహిళలు అప్పుల పాలయ్యారని, ఇదే విషయాన్ని నగరాల్లో పరిశీలిస్తే 10,584 మందితో తక్కువగా ఉన్నట్లు వెల్లడైంది. అయితే గ్రామాల్లో రుణాలు తీసుకుంటున్న వారి సంఖ్య పెరగటానికి ప్రధాన కారణాలను పరిశీలిస్తే.. ప్రజలు నగరాల్లోని ప్రజల మాదిరిగానే తమ జీవనశైలిని అప్‌గ్రేడ్ చేసుకోవటం, ఇల్లు, పిల్లల చదువులు, దుస్తులు, ఆహారం వంటివాటిపై నగరవాసులతో పోటీపడుతున్నట్లు సర్వేలో గమనించబడింది. గ్రామాల్లో ప్రజలు విద్య, ఆరోగ్యం వంటి వాటిపై ఖర్చుచేసేందుకు రుణాలను పొందుతున్నట్లు కూడా గమనించబడింది. అలాగే చాలా మంది గ్రామీణుల పిల్లలు నగరాల్లో జాబ్ చేయటం వల్ల వారికి రుణ లభ్యత సులభతరమైందని కూడా తెలుస్తోంది.

## మతం మారితే రిజర్వేషన్లు ఉండవ్

(1వపేజీ తరువాయి)ఆధారంగా తరాలపాటు వివక్ష ఎదుర్కొంటున్న వారికి రిజర్వేషన్లు అనే వరాన్ని రాజ్యాంగం అందించింది. ఎవరి మధ్య కూడా అసమానతలు లేకుండా ఈ రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉంది. మతం మారితే కులం పోతుందని.. దాని ఆధారంగా వచ్చే రిజర్వేషన్ కూడా వర్తించదని నిబంధన పెట్టారు. తెలంగాణ హైకోర్టు సీరియస్ దేశంలో రిజర్వేషన్లతోపాటే ఈ నిబంధన సైతం అమలులోకి వచ్చింది. చాలా మంది మతం మార్చుకున్నప్పటికీ, అధికారికంగా హిందువులుగానే కొనసాగుతూ రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. హిందూ మతంలోనే ఉంటున్న తమకు వీరివల్ల నష్టం కలుగుతోందని ఆ సామాజిక వర్గం వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. దళిత క్రైస్తవులనూ ఎస్సీలుగా గుర్తించాలనే డిమాండ్లూ ఉన్నాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మరింత క్లారిటీ వచ్చినట్లయింది. మతంపై నమ్మకంతో మారితే తప్పులేదని చెప్పింది. బాప్టిజం తీసుకున్నాక హిందువుగా గుర్తింపు కొనసాగించలేరని సూచించింది. హిందూమతాన్ని ఆచరిస్తుండడంతో ఉద్యోగంలో కోటా కోస తనకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని తమిళనాడు యువతి సెల్వరాణి వేసిన కేసును మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. దానిని సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఆ తీర్పు సరైందేనని సుప్రీంకోర్టూ స్పష్టం చేసింది. ఒక కులం కోటాలో ఉద్యోగం పొంది.. ఆ తరువాత మతం మారితే వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని గతంలో మద్రాసు హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. భారతీయార్ విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న అక్రమ నియామకాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. ఓ ఉద్యోగి ఒక కులానికి కేటాయించిన కోటాలో ఉద్యోగం పొంది.. ఆ తర్వాత మతం మారితే ఉద్యోగం నుంచి తొలగించాలని ఖరాఖండిగా చెప్పింది. వారికి ఉద్యోగంలో కొనసాగే హక్కు ఉండదని చెప్పింది.

## ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్‌గా కేకే చౌదరి



**విజయవాడ-నవభూమి:** ఖాదీ బోర్డు ద్వారా గ్రామాల్లోని యువతలో చైతన్యం తీసుకువచ్చి ప్రతి ఇంటి నుంచి ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తను తయారు చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వరరావు చౌదరి (కేకే చౌదరి) తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం ఆయన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకుజీవితాంతం రుణపడి ఉంటానన్నారు. లోకేష్ పాదయాత్రలో ఆయన వెంటే నడిచానన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఖాదీబోర్డు ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్ఎసఎంఈలు ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యువకులతో యూనిట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్‌రెడ్డి ప్రసంగించారు.

## మెగా డీఎస్సీ సిలబస్ విడుదల

**విజయవాడ-నవభూమి:** త్వరలో నిర్వహించే మెగా డీఎస్సీకి సంబంధించిన సిలబ్‌సను పాఠశాల విద్యాశాఖ బుధవారం విడుదల చేసింది. ఏపీడీఎస్సీ వెబ్‌సైట్‌లో సిలబస్ సమాచారం అందుబాటులో ఉంచింది. కాగా దీనిపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. సిలబస్ ప్రకటించామని, డీఎస్సీకి పూర్తిస్థాయిలో సన్నద్ధమై, అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు.

## 'తానా' నిధుల మళ్లింపుపై ఫిర్యాదు

### మాజీ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపుపై ఎఫ్‌బీఐకి...

**హైదరాబాద్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికాలో తెలుగువారి ప్రతిష్ఠాత్మక సంఘంలో ఆర్థిక కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయి. లక్షకు పైగా సభ్యులున్న తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా)లో గత పదిహేనేళ్లుగా అనేక ఆర్థిక అవకతవలు జరిగాయంటూ అమెరికా అత్యున్నత దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ)కు ఫిర్యాదు అందింది. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలంటూ తానా సభ్యులు కోరారు. గతంలో కోశాధికారిగా ఉన్న శ్రీకాంత్ పోలవరపు రూ. 25 కోట్ల తానా ఫౌండేషన్ నిధులను తన సొంత కంపెనీలోకి బదిలీ చేసుకున్నారన్న విషయాన్ని తానా పాలకవర్గం ప్రకటించిన విషయం తెలిసిందే.
ఇదే ప్రధానాంశంగా ఫిర్యాదు చేశారు. తానా ఫౌండేషన్‌కు చెందిన 37 లక్షల డాలర్లను శ్రీకాంత్.. టెక్సాసలోని తన సొంత కంపెనీ బ్రిహత్ టెక్నాలజీసలోకి మళ్లించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగంతోపాటు వేలాది మంది ఉన్న తానా సభ్యులను శ్రీకాంత్ మోసగించారని అందులో పేర్కొన్నారు.




# మోదీ నిర్ణయమే ఫైనల్.. మహారాష్ట్ర సీఎం పదవిపై షిండే కీలక వ్యాఖ్యలు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ గురువారం 28 , నవంబర్ , 2024




**న్యూఢిల్లీ-నవభూమి:**మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ సిండే కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ఎలాంటి అసంతృప్తి లేదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి పదవిపై నిర్ణయం ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. బుధవారం థానేలో ఆయన నివాసంలో షిండే మీడియాతో మాట్లాడుతూ.. వాళ్ల నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.పోరాటం తన రక్తంలోనే ఉందని ఏక్‌నాథ్ షిండే తెలిపారు. మహాయుతి గెలుపు కోసం కార్యకర్తగా పనిచేశానని తెలిపారు. ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు.తమ పార్టీకి అతిపెద్ద విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమిని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. తన దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్ అని చెప్పారు. అందుకే తాను సీఎంగా ఏనాడూ ప్రవర్తించలేదని.. ఒక సామాన్యుడిలాగే ప్రజల్లో తిరిగానని తెలిపారు. తాను సామన్య రైతు కుటుంబం నుంచి వచ్చానని, పేదల కష్టాలు, బాధలన్నీ తెలుసునని అన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చూశానని పేర్కొన్నారు. బాల్ థాక్రే ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. మహారాష్ట్ర అభివృద్ధే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.తనకు ప్రధాని మోదీ పూర్తి మద్దతు ఉందని ఏక్‌నాథ్ షిండే తెలిపారు. పేరు కోసం పాకులాడటం తనకు ఇష్టం ఉండదని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు తాను, తన సహచరమంత్రులు 24/7 పనిచేశామని తెలిపారు. ఇక మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలో బీజేపీ హైకమాండ్ నిర్ణయానికే వదిలేశామని పేర్కొన్నారు.

## వైష్ణోదేవి రోప్‌వే ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆందోళన.. ఇద్దరు అరెస్టు, 8 మందిపై ఎఫ్‌ఐఆర్




**కాట్రా - నవభూమి**జమ్మూకశ్మీర్‌లోని కాట్రా బేస్ క్యాంప్ వద్ద రోప్‌వే ప్రాజెక్టు(ను చేపట్టాలని నిర్ణయించారు. ట్రెక్కింగ్ రూట్‌లో ఆ రోప్‌వే నిర్మించాలనుకున్నారు. కానీ రియాజీ జిల్లాకు చెందిన కార్మికులు, షాపు ఓనర్లు.. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు 8 మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. భూపిందర్ సింగ్, సోహన్ చాంద్ నేతృత్వంలోని ఆందోళనకారులు.. ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అయితే వాళ్లను పోలీసులు అడ్డుకోవడంతో.. ఘర్షణలు తలెత్తాయి. సింగ్, చాంద్‌ను అరెస్టు చేశారు. సోమవారం జరిగిన ఘర్షణకు చెందిన ఎఫ్‌ఐఆర్ నమోదు కావడంతో ప్రదర్శన చేపట్టారు.

## ఝాన్సీ హాస్పిటల్ అగ్నిప్రమాదం.. మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తొలగింపు, ముగ్గురు సిబ్బందిపై వేటు



**ఝాన్సీ- నవభూమి**ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదం(లో పది మంది శిశువులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ఆ రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకున్నది. ఝాన్సీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర సింగ్ సెంగార్‌ను తొలగించారు. ఆ కాలేజీకి చెందిన మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. నవంబర్ 15వ తేదీ జరిగిన ప్రమాదానికి చెందిన నివేదికను నలుగురు సభ్యుల కమిటీ ఇచ్చింది. డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ ఈ చర్యలు తీసుకున్నారు.
ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ బాధ్యతలు ఆయనే చూసుకుంటున్నారు. కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా మహారాణి లక్ష్మీ భాయ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను తొలగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వేటుకు గురైన ముగ్గురు సిబ్బందిలో.. ఓ చీఫ్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజినీర్, వార్డు నర్సు ఉన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీర్ సంజీత్ కుమార్, ఎస్ఎన్‌సీయూ వార్డు ఇంచార్జీ నర్సు సంధ్యా రాణి, చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ సునితా రాథోడ్‌పై వేటు వేశారు.

## ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి విఫలం.. మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి : సంజయ్ రౌత్



**ముంబై - నవభూమి**మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిని కూడా నిర్ణయించలేదు. మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అనే పరిస్థితి వచ్చినప్పుడు 26వ తేదీలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించాలి' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టేవరకూ ఆపద్ధర్మంగా కొనసాగాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ షిండేను కోరారు.

# కోల్ కతా టూ ట్రంప్ కార్యవర్గం... ఎవరీ జై భట్టాచార్య?




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. వచ్చే ఏడాది జనవరిలో బాధ్యతలు చేపట్టనున్న సంగతి తెలిసిందే. ఈ గ్యాప్ లో తన ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో వైద్య పరిశోధనలను పర్యవేక్షించే ఎన్.ఐ.హెచ్.కు తదుపరి డైరెక్టర్ గా జై భట్టాచార్యను నియమించారు. . డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గంలో మరో భారతీయుడికి కీలక బాధ్యతలు అప్పగించబడ్డాయి. ఈ మేరకు ట్రంప్.. కోల్ కతాలో జన్మించిన స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ఆర్థికవేత్త భట్టాచార్యను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్.ఐ.హెచ్)కు తదుపరి డైరెక్టర్ గా నియమించారుతానాలో భారీ కుంభకోణం... తెరపైకి 3 మిలియన్ డాలర్ల వ్యవహారం! ఈ సందర్భంగా... జై భట్టాచార్యను ఎన్.ఐ.హెచ్. డైరెక్టర్ గా నియమించడం తనకు చాలా ఆనందంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ సహకారంతో భట్టాచార్య, ఎన్.ఐ.హెచ్.ను నడిపించడంతో పాటు దేశ ప్రజల ప్రాణాలను కాపాడే ముఖ్యమైన ఆవిష్కరణలు చేసేందుకు పనిచేస్తారని పేర్కొన్నారు. ఇదే సమయంలో... అమెరికాను తిరిగి ఆరోగ్యవంతంగా మార్చేందుకు వారిద్దరూ కలిసి కృషి చేస్తారని డొనాల్డ్ ట్రంప్ వెల్లడిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఎవరీ జై భట్టాచార్య?: కోల్ కతాలో జన్మించిన జై భట్టాచార్య (56) ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లారు. ఈ సమయంలో 1990లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ చేశారు. 1997లో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ నుంచి పట్టభద్రుడయ్యారు. 2000లో స్టాన్ ఫోర్డ్ నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందారు. ఇదే సమయంలో... స్టాన్ ఫోర్డ్ సెంటర్ ఫర్ డెమోగ్రఫీ అండ్ ఎకానమిక్స్ ఆఫ్ హెల్త్ అండ్ ఏజింగ్ కు డైరెక్టర్ గా ఉన్నారు! ఇదే క్రమంలో... స్టాన్ ఫోర్డ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్ పాలసీ రీసెర్చ్ అండ్ ఫ్రీమన్ స్పోగ్లీ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ లో సీనియర్ ఫెలో కూడా జై భట్టాచార్య. ఇటీవల కోవిడ్ -19 ఎపిడెమియాలజీని అధ్యయనం చేయడం.. యూఎస్ ప్రభుత్వ కోవిడ్ విధానాలపై బహిరంగ విమర్శలు చేయడం చేశారు జై భట్టాచార్య. కోవిడ్ సమయంలో తీసుకున్న నిర్ణయాలు.. యునైటెడ్ స్టేట్స్ లోని ఆరోగ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పోగొట్టిందని ఆయన బలంగా వాదించారు!

## 150 గంటల్లో 1.51 లక్షల చ.అ. నిర్మాణం పూర్తి.. అదెలా?



**న్యూఢిల్లీ-నవభూమి:**అదేమీ వంద గజాల స్థలం కాదు. దగ్గర దగ్గర ఒక లక్షా యాభై ఒక్క వేల అడుగుల నిర్మాణాన్ని చేపట్టారు. అది కూడా కేవలం 150 గంటలు. అదేమీ వంద గజాల స్థలం కాదు. దగ్గర దగ్గర ఒక లక్షా యాభై ఒక్క వేల అడుగుల నిర్మాణాన్ని చేపట్టారు. అది కూడా కేవలం 150 గంటలు. రోజుల్లో చెప్పాలంటే ఆరు రోజులకు కాస్త ఎక్కువ. సరే.. ఏడో రోజు కూడా వేసుకుందాం. కానీ.. ఏడో రోజులోకి రాక ముందే.. 1.51 లక్షల చదరపు అడుగుల నిర్మాణాన్ని పూర్తి చేసిన వైనం ఆసక్తికరంగా మారింది. దేశంలో ఇంత వేగంగా పూర్తి చేసిన నిర్మాణం ఇదే. దీనికి సంబంధించిన రికార్డు తాజాగా నమోదైంది. ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ తయారీలో మంచి పేరున్న ఈప్యాక్ ప్రిఫ్యాబ్ సంస్థ.. ఈ అద్భుతాన్ని వాస్తవానికి తీసుకొచ్చింది. మరో జోడొయ్యత్రల ఉద్యమం ఇంతకు ఈ ఇంజినీరింగ్ అద్భుతం ఎక్కడ చోటు చేసుకుందంటే.. ఆంధ్రప్రదేశ్ లో కావటం మరో ఆసక్తికర అంశంగా చెప్పాలి. ఏపీలోని మంబట్టులో ఈ పీఈబీ(ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్) ను పూర్తి చేశారు. ఈ నిర్మాణానికి సంబంధించి ప్రాథమిక నిర్మాణాన్ని 48వ గంటకు పూర్తి చేయగా.. 90 గంటల నాటికి రూఫింగ్ ను పూర్తి చేశారు. 120వ గంటకు క్లాడింగ్ పూర్తైంది. అనుకున్న సమయానికి.. అంచనా వేసుకున్న విధంగానే నిర్మాణాన్ని పూర్తి చేయటం విశేషం. దేశంలోనే అత్యంత వేగంగా నిర్మించిన కట్టడంగా రికార్డు క్రియేట్ చేయటమే కాదు.. గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదైంది. పీఈబీ టెక్నాలజీని ఉపయోగించి దేశంలోనే అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత తమకు దక్కుతుందని.. భవిష్యత్తు మొత్తం పీఈబీ నిర్మాణాలకే ఉంటుందనన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు సంస్థకు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ బోత్రా. ఒకరకంగా చెప్పాలంటే ఈ నిర్మాణం దేశీయ నిర్మాణ రంగంలో సరికొత్త విప్లవాన్ని సృష్టిస్తుందన్న అభిప్రాయం నెలకొంది.

## ఐఐటీ బాంబే విద్యార్థి డిజిటల్ అరెస్టు.. అతని అకౌంట్ నుంచి 7 లక్షలు మాయం




**ముంబై - నవభూమి** ఐఐటీ ముంబై విద్యార్థి దారుణంగా మోసపోయాడు. అతని వద్ద నుంచి డిజిటల్ అరెస్టుతో రూ. 7.29 లక్షలు కాజేశారు. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెబుతూ ఓ వ్యక్తి అతన్ని బెదిరించాడు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల్లో డిజిటల్ అరెస్టులు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జూలైలో ఓ గుర్తు తెలియని నెంబర్ నుంచి 25 ఏళ్ల స్టూడెంట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ ఆఫీసు నుంచి కాల్ చేస్తున్నామని, మొబైల్ నెంబర్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని అతను బెదిరించాడు. అయితే నెంబర్‌ను డీయాక్టివేట్ చేయకుండా ఉండేందుకు .. పోలీసుల నుంచి ఎన్వోసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుందని ఆ ఉద్యోగి స్టూడెంట్‌కు చెప్పాడు.ఫోన్ కాల్‌ను సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు అతను చెప్పాడు. ఆ తర్వాత వాట్సాప్ కాల్‌లో ఓ వ్యక్తి పోలీస్ ఆఫీసర్ దుస్తుల్లో కనిపించాడు. బాధితుడి ఆధార్ నెంబర్ అడిగాడతను. ఆ నెంబర్ నుంచి మనీల్యాండరింగ్ జరుగుతున్నట్లు ఆరోపించాడు. యూపీఐ ద్వారా 29 వేలు ట్రాన్స్‌ఫర్ చేసేలా విద్యార్థిని వత్తిడి చేశాడు. ఆ తర్వాత డిజిటల్ అరెస్టు చేసిన విద్యార్థిని ఎవరితో కాంటాక్టు కాకుండా చేశాడు. తర్వాతి రోజు ఫోన్ చేసి మరిన్ని డబ్బులు డిమాండ్ చేశాడు.ఆ సమయంలో బాధితుడు తన బ్యాంక్ వివరాలను వెల్లడించాడు. అప్పుడు అతని అకౌంట్ నుంచి ఏడు లక్షల కాజేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత.. ఇక ఎటువంటి అరెస్టులు ఉండవని స్టూడెంట్‌కు నిందితుడు భరోసా ఇచ్చాడు. డిజిటల్ అరెస్టు గురించి ఆన్‌లైన్‌లో తెలుసుకున్న తర్వాత.. ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## రాజీనామాలు సరే.. ఓకే కావడమే బిగ్ టెస్ట్ ..!



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయం ఓ రకంగా మారింది. తమ పదవులకు రాజీనామాలు చేసి మరీ పార్టీలు మారాలని భావించిన వారికి వారి కోరిక ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. చాలా మంది నాయకులు వైసీపీ నుంచి బయటకు వచ్చారు. తమకు ఉన్న పదవులను కూడా వదులుకున్నారు. అయితే.. వీరిలో రాజ్యసభ సభ్యులకు వచ్చినంత ఊరట.. శాసన మండలి సభ్యులకు మాత్రం రావడం లేదు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న వైసీపీ నాయకులు ముగ్గురు తమ పదవులు వదులు కున్నారు. మరో జోదోయాత్ర లా ఉద్యమం వీరిలో ఎ్యా వి ద వి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య ఉన్నారు. వీరు తమ వ డ వ్యు ల క ు రాజీనామాలు చేయడమే ఆలస్యం అన్నట్టుగా రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వీటిని ఆమోదించారు. ఆ వెంటనే తాజాగా ఆయా పదవులకు ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చేసింది. నిజానికి రాజ్యసభ చైర్మన్ కనుక ఈ రాజీనామాలను తొక్కిపెట్టి ఉంటే.. షెడ్యూల్ వచ్చేది కాదు. కానీ, ఇది కేంద్రంతో ముడిపడిన వ్యవహారం కావడంతో జగదీప్ ధన్‌ఖడ్ నిర్ణయం చాలా వేగంగా తీసుకున్నారు.తెలంగాణ హైకోర్టు సీరియస్ ఇక రాష్ట్రం విషయానికి వస్తే.. శాసన మండలి సభ్యులుగా ఉన్న పోతుల సునీత... బల్లి కల్యాణ్ చక్రవర్తి, జయమంగళ వెంకట రమణ వంటివారు.. కూడా తమ పదవులకు రాజీనామా లు చేశారు. వీరు త్వరలోనే టీడీపీ లేదా.. జనసేనలోకి చేరాలని అనుకుంటున్నారు. కానీ, వీరు చేసిన రాజీనామాలకు ఇప్పటి వరకు మోక్షం లభించలేదు. ఈ రాజీనామాలను శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు ఆమోదించాల్సి ఉంటుంది. కానీ, ఆయన మాత్రం వీటిని పట్టించుకోవడం లేదు. కనీసం.. రాజీనామా పత్రాలను కూడా ఆయన పరిశీలించలేదని తెలిసింది. దీంతో రాజీనామాలు చేసిన వారు వెయిటింగ్‌లో ఉన్నారు. అందరికన్నా ముందు రాజీనామా చేసిన పోతుల సునీత, బల్లి కల్యాణ్ చక్రవర్తి రాజీనామాలనే ఇప్పటి వరకు ఆమోదించలేదు. ఇక, ఇటీవల రాజీనామా చేసిన జయమంగళ వ్యవహారం మరింత సంక్లిష్టంగా మారింది. వీరి రాజీనామాలను ఇంత సమయంలోగా అనుమతించాలని ఎలాంటి నిబంధన లేకపోవడం.. చైర్మన్ స్వేచ్ఛ ప్రకారం వ్యవహరించే వెసులు బాటు ఉన్ననేపథ్యంలో వీరంతా వెయిటింగులోనే ఉండడం గమనార్హం.

## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!



**ముంబై - నవభూమి** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్ల చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టు లకు సిద్ధమవు తున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగిం చనుందగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది.ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగుతామన్నారు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ఎన్ భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లను ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## బిగ్ అలర్ట్... 'ట్రంప్ రాకముందే అమెరికా వెలుపల ఉన్నవాళ్లు వచ్చేయండి'!



**అమెరికా-నవభూమి:**అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు స్వీకరించనున్నారని అంటున్నారు. దీంతో... ఆ కుర్చీలో కూర్చున్న తర్వాత ట్రంప్ తీసుకోబోయే నిర్ణయాలపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో... అమెరికా వెలుపల ఉన్న తమ విద్యార్థులు, అధ్యాపకులకు అక్కడి విద్యాసంస్థలు ఆసక్తికర పిలుపు ఇచ్చాయి.. రీ ఎంట్రీ వీసా ఉండి, శీతాకాల విరామ సమయంలో అమెరికా వెలుపల ఉన్నవారు (విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది).. నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టేలోపు తిరిగి రావాలని సూచిస్తున్నాయి అమెరికా యూనివర్సిటీలు, కాలేజీలు. ఇప్పుడు ఈ పిలుపు ఆసక్తికరంగా మారింది. మరో జోడొయ్యత్రల ఉద్యమం ఈ మేరకు... స్ప్రింగ్ అకడమిక్ సీజన్ ప్రారంభమయ్యేలోపు (జనవరి 6) తమ విద్యార్థులను కర్తవ్యంగా పంపించింది నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ. ఇదే సమయంలో... శీతాకాలం బయటి దేశాలకు వెళ్లినవారు జనవరి 19 నాటికి క్యాంపస్ కు తిరిగి రావాలని వెస్లియన్ యూనివర్సిటీ తన విద్యార్థులకు లేఖ రాసింది. అదేవిధంగా... వెస్లియన్, మసాచుసెట్స్, మిడిల్ టౌన్ తదితర యూనివర్సిటీలు సైతం తమ విద్యార్థులు, విజిటింగ్ స్కాలర్లు, అధ్యాపకులు, ఇతర సిబ్బందికి ఇదే తరహా సూచనలు చేస్తూ.. లేఖలు రాస్తున్నాయి. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇమ్మిగ్రేషన్ విషయంలో ట్రంప్ ఎలాంటి ఆంక్షలు విధిస్తారోనని వర్సిటీలు ఈ మేరకు జాగ్రత్తపడుతున్నాయి. %శ్రీలంక్ =మూ% - అధికారులు నిద్రపోతున్నారా? : తెలంగాణ హైకోర్టు సీరియస్ వాస్తవానికి 2017లో ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి సమస్య ఒకటి తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... అమెరికాకు తిరిగివచ్చే అంతర్జాతీయ విద్యార్థులు, ఇతరులపై కొన్ని ఆంక్షలు విధించారు. ఆ సమయంలో... ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై తాత్కాలిక నిషేధం ప్రకటించారు. ఈ స్థాయిలో ఉన్న నాటి అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న వర్సిటీలు ఈ దఫా అప్రమత్తమవుతున్నాయి. ఈ సారి ఎలాంటి రూల్స్ అమలు చేస్తారో అనే అంశంపై రకరకాల ఊహాగానాలు తెరపైకి వస్తోన్న నేపథ్యంలో ఇలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4
హైదరాబాద్
గురువారం
28 । నవంబర్ । 2024



## పతినెట్టంపడి మెట్లపై పోలీసుల ఫోటోషూట్.. శబరిమల ఫోటోపై వివాదం

**పాతానమిట్ట- నవభూమి**శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో అపశృతి జరిగింది. పతినెట్టంపడి బంగారు మెట్లపై.. స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు ఫోటోషూట్(చేశారు. 18 మెట్లపై ఫోటో దిగడం పట్ల వివాదం చెలరేగుతోంది. సోషల్ మీడియాలో ఆ ఫోటోపై విమర్శలు వస్తున్నాయి. పవిత్రమైన మెట్లపై పోలీసులు అంతా గ్రూపు ఫోటో దిగారు. దీనిపై ఏడీజీపీ శ్రీజిత్.. శబరిమల ఆఫీసర్ నుంచి ప్రత్యేక నివేదికను కోరారు. ఆ




రోజుకు సంబంధించిన డ్యూటీ ముగించి వెళ్తున్న సమయంలో.. తొలి బ్యాచ్ సిబ్బంది మెట్లపై గ్రూపు ఫోటో దిగారు. పోలీసుల చర్యలను విశ్వ హిందూ పరిషత్ విమర్శించింది. పోలీసులు ప్రవర్తన అమర్యాదపూర్వకంగా ఉన్నట్లు పేర్కొన్నది. అయ్యప్ప విగ్రహం వైపు ఏ భక్తుడు కూడా తన వెన్ను చూపడరని ఆరోపించింది. ఆలయ ప్రధాన పూజారి కూడా విగ్రహాన్ని చూస్తూనే ఆ మెట్లు దిగుతారని వీహెచ్‌పీ తెలిపింది.

## జాతీయ దృక్పథం గల దళితోద్ధారకుడు

ఆధునిక భారత నిర్మాతల్లో ఒకరు బాబూ జగ్జీవన్‌రామ్. రాజకీయాల్లో ఆచరణవాది. తండ్రి జీవన తాత్విక బాటలో అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకొని, జాతీయోద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని, దేశ రాజ కీయాల్లో ఒక సరికొత్త నినాదంగా మారిన వ్యక్తి. బ్రిటిషర్స్ 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని తీసుకువస్తున్న సందర్భంలోనే 'ఆల్ ఇండియా అణగారిన వర్గాల సమాఖ్య'ను ఏర్పాటు చేసి దళిత బహుజన వర్గాలను జాతీయ స్థాయిలో ఐక్యపరచే కార్యాచరణకై ఉద్యమించాడు. బిహార్ అసెంబ్లీకి 1936లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పొత్తుతో అణగారిన వర్గాల సమాఖ్య తరపున బరిలోకి దిగి 14 మంది అభ్యర్థులను గెలిపించాడు. జాతీయ దృక్పథంతో పనిచేస్తూనే దళిత బహు జనోద్ధ రణకు పూనుకున్న ప్రజ్ఞావంతుడు జగ్జీవన్‌రామ్. మానవ సమాజమార్పునకు దోహదపడే రాజ్యాంగ మార్గ పద్ధతుల పట్ల బలమైన నమ్మకంతో పనిచేశాడు. రాజ్యాంగ రచనకై ఏర్పాటైన 'రాజ్యాంగ సభ' సభ్యు నిగా బిహార్ నుంచి ప్రాతినిధ్యం వహించాడు. 1946లో కేంద్రంలో ఏర్పడ్డ తాత్కాలిక ప్రభుత్వంలో కేంద్ర కార్మికాఖ మంత్రిగా పని చేశాడు. 1947లో ఏర్పడ్డ ప్రభుత్వంలో కూడా మరోమారు ఇదే శాఖకు మంత్రి అయ్యాడు. కార్మికులపై జాతీయ కమీషన్‌ను ఏర్పాటు చేసి జస్టిస్ గజేంద్ర ఘట్కర్ వంటి ఉద్దండ న్యాయమూర్తిని అధ్యక్షుడిగా నియమించాడు. ఈ కమిటీ నివేదికల ఆధారంగా కార్మిక ప్రజా ప్రయోజనాల కోసం కనీస వేతనాల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సవరణ) చట్టం, బోనస్ చెల్లింపుల చట్టం వంటి వివిధ కార్మిక ప్రజోపయోగ చట్టా లను రూపొందించాడు.అలాగే ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూ రెన్స్ ఫండ్ వంటి చట్టాల ద్వారా సామాజిక భద్రతకు పునా దులు వేశాడు. ఫ్యాక్టరీస్ చట్టం ద్వారా మహిళలు, బాలలు ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేయడాన్ని నిషేధించాడు. కార్మికుల పనిగంటలు నిర్ధారించాడు. అదనపు పనికి గానూ అదనపు చెల్లింపులకు శ్రీకారం చుట్టాడు. కాంట్రాక్ట్ లేబర్ విధానాన్ని ప్రవేశపెట్టాడు. రైల్వే మంత్రిగా చార్జిల పెంపు భారం పేదవాళ్ళపై పడకుండా సంస్కరణలు చేపట్టాడు.భారత సమాజం దళిత అణగారిన వర్గాల పట్ల చూపు తున్న వివక్షలను 'భారత్‌లో కులం సవాళ్ళు' (కాస్ట్ ఛాలెం జెస్ ఇన్ ఇండియా) రచన ద్వారా వివరించాడు. అంబేద్కర్ వంటి మేధావి రాజ్యాంగ రచనా సంఘం బాధ్యతలు చేపట్టేందుకు తన వంతుగా నెహ్రూ, గాంధీ, పటేల్ వంటి జాతీయ నాయకులను ఒప్పించిన రాజకీయ నేర్పరి జగ్జీవన్‌రామ్. బిహార్‌లో భూకంపం సంభవించి నప్పుడు ఆయన చూపించిన చొరవ, సామాజిక విపత్తులు సంభవించి నప్పుడు ఎలా ఎదర్కొనాలో తెలుపుతాయి. ఈ సంఘటన మహాత్మాగాంధీని సైతం ఆకర్షించింది. దేశంలో ఆహార సంక్షోభం సంభవించినప్పుడు హరిత విప్లవానికి నాంది పలికి ఆహారోత్పత్తిని పెంచి, దేశాన్ని సంక్షోభం నుంచి ముందుకు నడిపాడు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టి నిరుపేదల ఆకలి తీర్చేందుకు పూనుకున్న దార్శనికుడు.దేశ రక్షణ శాఖ మంత్రిగా ఆయన కార్యసాధన ఎప్పటికీ ఆదర్శనీయమే. పాకిస్తాన్‌తో యుద్ధం జరుగుతున్నప్పు డు సియాచిన్ పర్వత శ్రేణులలో సైనికులతో కలసి తిరిగాడు. యుద్ధం పాక్ భూభాగంలో మాత్రమే జరగాలనీ, భారత్ భూభాగంలో కాదనీ ఉద్బోధించి, భారత సైన్యాన్ని ఉత్సాహ పరుస్తూ సైనికుల్లో సైనికుడిలా మెలిగిన రక్షణ మంత్రిగా చరిత్రలో నిలిచిపోయాడు. భారత సైన్యం విజయం సాధిం చిన మొదటి యుద్ధం దళితుడైన జగ్జీవన్ రామ్ నాయ కత్వాన జరిగినది కావడం ఒక చారిత్రక విషయం. భారత పార్లమెంట్ లో 4 దశాబ్దాలపాటు పార్లమెంటే రియన్‌గా మెలిగిన అజాత శత్రువు బాబూ జగ్జీవన్ రామ్. దేశ ప్రజల చేత 'బాబూజీ' అన్న పిలుపు పొందిన గౌరవం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే దక్కిం ది. ఒకరు మహాత్మాగాంధీ కాగా, మరొకరు బాబూ జగ్జీవన్ రామ్! గొప్ప దేశభక్తుడు, దార్శనికుడు, మానవీయ మూర్తి.

# వక్ఫ్ ఆస్తులపై బీజేపీ ప్రభుత్వం మొండిగా ముందుకు




ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టబోతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ అంశంపై ముస్లిం సంఘాలు, వివిధ పార్టీలు, ప్రజాస్వామిక సంస్థలూ తీవ్రంగా అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మొండిగా ముందుకు పోతున్నది.ఇటీవలి కాలంలో బాగా ప్రచారంలో ఉన్న పదం 'వక్ఫ్'. దీని అర్థం%-% నిలకడ, ఆపుదల, ధర్మసొత్తు, ధర్మార్థము అని. షరియత్ పరిభాషలో ఎవరైనా ఒక వ్యక్తి తనకు చెందిన ఆస్తిపై లేక వస్తువుపై తన హక్కును, యాజమాన్యాన్ని పూర్తిగా వదులుకొని దైవానికి దఖలుపరచడాన్ని 'వక్ఫ్' అంటారు. అంటే భూమి, వస్తువు లేక మరి దేన్నయినా వక్ఫ్ చేసిన తరువాత ఇక దానిపై దఖలు పరిచిన వ్యక్తికి గాని, వారసులకు గాని, మరెవరికైనా గాని ఏవిధమైన హక్కూ ఉండదు. అది పూర్తిగా దైవానికే చెందిన ఆస్తి. వక్ఫ్ ప్రధాన ఉద్దేశ్యం దైవాన్ని సంతోషపరచడం, సాటి మానవులపై ప్రేమను, సోదరభావాన్ని వ్యక్తపరచడం.ప్రవక్త కాలంలో ప్రారంభమైన వక్ఫ్ భావన ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ కొనసాగుతున్నది. భారతదేశాన్ని రమారమి వెయ్యేళ్ళపాటు పాలించిన ముస్లిం రాజులు అసంఖ్యాక మసీదులకు, ఖబ్రస్తాన్‌లకు, దర్గాలకు, విద్యాలయాలకు విలువైన భూములు, ఆస్తులు వక్ఫ్ చేశారు. ఆయా వ్యవస్థలు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా నిరాటంకంగా కొనసాగడానికి ఈ ఆస్తులు దోహదపడాలని వాటిని అల్లాహ్ పేర అంకితం చేశారు. కనుక వక్ఫ్ ఆస్తులపై ఎవరికీ ఎటువంటి హక్కూ, అధికారము ఉండదు. వాటినికి కేవలం అర్హత కలిగిన పేదసాదల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. కాని ఈ స్ఫూర్తికి భిన్నంగా ఆంగ్లేయులకాలంలో వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగం మొదలైంది. అప్పుడు ముస్లింలు దీన్ని అడ్డుకోవడంతో వక్ఫ్ యాక్ట్ 1923 ఉనికిలోకి వచ్చింది. 1945లో పూర్తిస్థాయిలో వక్ఫ్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. అనేక సందర్భాల్లో సవరణలు కూడా చేశారు. ఈ యాక్ట్ ప్రధాన ఉద్దేశ్యం వక్ఫ్ ఆస్తుల్ని సంరక్షించడం, వాటి దుర్వినియోగాన్ని నివారించడం. కాని దురదృష్టవశాత్తూ ఈ యాక్ట్ ఉద్దేశ్యం నెరవేరలేదు. అప్పుడు మళ్ళీ 1985లో మరో కొత్త వక్ఫ్ చట్టం తీసుకువచ్చినా ముస్లింల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదు. తరువాత 1995లో, 2010లో, 2013లో ఈ చట్టానికి సవరణలు చేశారు. అయినా నిరాశే మిగిలింది. ఇప్పుడు తాజాగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులపై కన్నేసి చట్టంలో సవరణలు ప్రతిపాదిస్తూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టనుంది.ఎలాగైనా వక్ఫ్ ఆస్తుల్ని ముస్లింల దగ్గరి నుంచి లాగేసుకుని, ఇప్పటికే తమ అస్మదీయుల కబ్జాల్లో ఉన్న వేలకోట్ల ఆస్తుల్ని క్రమబద్ధీకరించుకోవాలన్నది మో%-%షా అండ్ కో దుష్టపన్నాగం. అందుకే ఈ కొత్త బిల్లులో సుమారు నలభై సవరణలు ప్రతిపాదిస్తూ ముస్లింల సంక్షేమం కోసమే ఈ బిల్లు తెస్తున్నామని ఎప్పటిలాగే కపట ప్రేమ ఒలకబోస్తున్నారు. బిల్లును గనక నిశితంగా పరిశీలిస్తే మోదీ ప్రభుత్వ దురుద్దేశం స్పష్టంగా అర్థమవుతుంది.

సరాసరి ముస్లింల ధర్మంలో, వారి వ్యక్తిగత విషయాల్లో వేలుపెట్టడం, ధర్మపరంగా వారికున్నటువంటి ప్రత్యేకతను దెబ్బతీయడం ఈ సవరణల లక్ష్యంగా కనబడుతోంది. బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లు ప్రకారం ముస్లిమేతరులు కూడా వక్ఫ్ బోర్డు మెంబర్లుగా, సీఈఓలుగా ఉండవచ్చునట. ప్రతిపాదిత చట్టం ప్రకారం ముస్లిమేతరులు తమ ఆస్తుల్ని వక్ఫ్ చేయడానికి అర్హులు కానప్పుడు వారు బోర్డు ఎక్జిక్యూటివ్‌లుగా, సీఈవోలుగా ఎలా అర్హులు అవుతారన్నదానికి సమాధానం లేదు. అంటే చట్ట సవరణ ద్వారా సంఘీయులను బోర్డులోకి పంపి వక్ఫ్ ఆస్తుల్ని క్రమక్రమంగా కాజేయడం అసలు ఉద్దేశ్యం. ఈ సవరణల్లో ఉన్న మరో దుర్మార్గం ఏమిటంటే- ఏ ఉద్దేశ్యం కోసం ముస్లింలు తమ ఆస్తుల్ని వక్ఫ్ చేశారో, అది కాకుండా ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన పద్దుల్లో వెచ్చిస్తుందట. ఇది వక్ఫ్ మూల సూత్రానికే వ్యతిరేకం. మరో గమ్మత్తయిన విషయం ఏమిటంటే, ఎవరైతే ఇస్లాం ధర్మాన్ని ఐదేళ్ళుగా ఆచరిస్తున్నారో వారే వక్ఫ్ చేయడానికి అర్హులట. ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి ఐదేళ్ళు పూర్తికానివారు తమ ఆస్తుల్ని దానం చేస్తామంటే ఈ కొత్త చట్టం ఒప్పుకోదు. ఇది కూడా వక్ఫ్ సూత్రానికి, స్ఫూర్తికి వ్యతిరేకమే. ఎందుకంటే ఇస్లాం ప్రకారం ముస్లిమేతరులు కూడా వక్ఫ్ చేయడానికి అర్హులే.

కాని ఇదేమి చట్టమో ముస్లిం అయి ఉండి కూడా వక్ఫ్ చేస్తానంటే ఈ చట్టం ఒప్పుకోవడంలేదు. నిజానికిది ఒక ముస్లింను తన ధర్మపరమైన ఆరాధన చేయవద్దని అడ్డుకోవడమే. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తీ స్వేచ్ఛగా నచ్చిన మతాన్ని స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కును కలిగి ఉన్నాడు. ఆర్టికల్ 26 ప్రకారం ప్రతి ఒక్కరూ తమ మతం శాఖలను, ధార్మిక కార్యకలాపాల కోసం సంస్థలను స్థాపించుకొని, వాటిని నిర్వహించుకొనే హక్కునూ కలిగి ఉన్నారు. రాజ్యాంగ ప్రసాదితమైన ఈ హక్కును కాలరాసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాగే ఈ సవరణ బిల్లులో మరో దుర్మార్గం- వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే నిర్ణయాధికారం జిల్లా కలెక్టర్లకు దఖలుపరచడం. ప్రస్తుతమైతే వివాద పరిష్కారానికి హైకోర్టు న్యాయమూర్తి నియమించిన వక్ఫ్ ట్రిబ్యునల్ ఉంది. దీన్ని కాదని కలెక్టర్లకు నిర్ణయాధికారం కట్టబెడితే వాళ్ళు పాలకులకే వత్తాసు పలికే అవకాశాలు ఎక్కువ. మసీదు, మదర్సా, దర్గా, ఈద్గా తదితరాల విషయంలో ఏ చిన్న సమస్య తలెత్తినా దాన్ని ప్రభుత్వ ఆస్తిగా కలెక్టర్లతో రాయించేసుకోవడం ప్రభుత్వాధినేతలకు పెద్ద లెక్క కాదు. ఈ విధంగా కూడా కేంద్ర సర్కారు ముస్లింల ఆస్తుల్ని కొల్లగొట్టాలని చూస్తోంది. మరో కుట్ర ఏమిటంటే, కొత్త బిల్లు ప్రకారం వక్ఫ్ భూమిని ఆక్రమించుకుని పన్నెండేళ్లుగా అనుభవిస్తున్న వ్యక్తులు ఈ సవరణల పుణ్యమా అని ఆ భూమికి యజమానులుగా మారిపోతారు. కాబట్టి వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించడమంటే, నిస్సందేహంగా ముస్లింల విలువైన ఆస్తుల్ని తేరగా కొల్లగొట్టడమే. దాతృత్వం అనే భావనను నిర్వీర్యం చేసి ఆక్రమణదారులను, కబ్జాకోరులను ఆస్తులకు యజమానులుగా మార్చాలనుకుంటున్న ఈ దుర్మార్గపు బిల్లును ప్రతిపక్షాలే గాక, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా వ్యతిరేకించి బిల్లు ఆమోదం పొందకుండా చూడాలి.

**యండి. ఉస్మాన్‌ఖాన్**
**జర్నలిస్ట్**

# బాలలకు రాజ్యాంగ విలువలు



నేటి బాలలే రేపటి పౌరులు. 142 కోట్ల భారతదేశ జనాభాలో 15 ఏళ్లలోపు ఉన్న బాలలు 36 కోట్ల మంది ఉన్నారు. దేశ జనాభాలో వీరు 25.4శాతం. భావిభారతావని ముఖచిత్రాన్ని మార్చే మూల స్తంభాలే ఈ చిన్నారులు. కుల, మత భావోద్వేగాలను రాజకీయాలకు వాడుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగ విలువలను నేటి బాలలకు నేర్పించడం అత్యావశ్యకం.

నవ భారత నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు. భారతదేశ ప్రజలందరి ఆశయాల కూర్పే మన రాజ్యాంగం. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తయ్యాయి. జాతి జీవనంలో భిన్నత్వంలో ఏకత్వం కొనసాగడానికి రాజ్యాంగం ఎంతో దోహదపడింది. భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.

భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నది. ప్రజలు, కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం పునరుద్ధరించింది. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, సమ న్యాయం, లౌకికవాదం సమగ్రత మొదలైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఆచరించేలా రూపొందించారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశ సూత్రాలతో దేశ ప్రజలందరూ ఒక్కటే అని చాటి చెప్పింది. నేటి బాలల్లో చిన్నప్పటి నుంచే భారత రాజ్యాంగ విలువలు పెంపొందించాలి. ప్రజలంతా ఒకటే అనే భావన వారి మనసుల్లో నాటేందుకు, సామాజిక, ఆర్థిక అంతరాలు మనుషులను దూరం చేయకూడదనే సమతా భావం పెంపొందించేందుకు బాలలకు భారత రాజ్యాంగ విలువలు బోధించాలి. బాలలకు భారత రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించుట కోసం బాల్యం నుంచే ప్రతిరోజు బడుల్లో ప్రార్థన సమయంలో విధిగా భారత రాజ్యాంగ ప్రవేశిక చదివించాలి. దీని ద్వారా భారత రాజ్యాంగంపై బాల్యం నుండే బాలలకు గౌరవం, అధ్యయనం చేయాలనే ఆలోచన పెరుగుతుంది.

బాలల్లో రాజ్యాంగ విలువలు, లక్ష్యాల మీద పూర్తి అవగాహన కల్పించడం వల్ల వారిని అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్ది భవిష్యత్ తరానికి అందించినవారమవుతాము. రాజ్యాంగ రచయితల ఆశయ సాధనకు కృషి చేసినవారమవుతాము. ఒక రాజ్యాంగం ఎంత మంచిదైనా, గొప్పదైనా కావచ్చు కానీ దానిని అమలు చేసే వాళ్ళు చెడ్డవాళ్ళు అయితే అది పని చేయదు అని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపైన ఉంది. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చొరవ తీసుకొని బాలల్లో భారత రాజ్యాంగ విలువల పెంపుపై నిర్ణయం తీసుకొని రాజ్యాంగ మౌలిక లక్ష్య సాధన కోసం అన్ని విద్యా సంస్థల్లో ప్రార్థన సమయంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించేలా చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగ మౌలిక లక్ష్యాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేపట్టాలి.



# కాలమహిమ

కాలచక్రం నిర్విరామంగా పరిభ్రమిస్తూ ఉంటుంది. దాన్ని నిలువరించడం ఎవరికీ సాధ్యంకాని పని. కాలగమనంలో ఎన్నో పరిణామాలు సంభవిస్తూ ఉంటాయి. వాటిని తెలుసుకొని, సాక్షులుగా ఉండడం తప్ప మనకు వేరే మార్గం ఉండదు. ఒకప్పుడు నిరుపేదగా ఉన్న వ్యక్తి... కొంతకాలానికి గొప్ప ఐశ్వర్యవంతుడిగా కనిపిస్తాడు. అదే కాల మహిమ.

కాలం అత్యంత పవిత్రమైనది. నిర్ణీత కాలంలో చేసిన కార్యం ఏదైనా విజయవంతమై తీరుతుంది. చేయబోయే పనికి సరైన సమయాన్ని నిర్దేశించడం, ఆ నిర్దేశించిన సమయాన్ని మరే కార్యానికీ ఖర్చు చేయకుండా... దేనికోసం కేటాయించారో దానికే ఉపయోగించడం వివేకవంతులు తీసుకొనే తెలివైన నిర్ణయం. కార్యసాధకుడు ఏనాడూ కాలానికి తలవంచడు. తన ప్రయత్నం తాను చేస్తూ ముందడుగు వేస్తాడు. కార్యసాధనలో మొదట నిరాశ ఎదురైనా... దాన్ని లక్ష్యపెట్టకుండా, పట్టుదలతో ముందుకు సాగి విజయాన్ని కైవసం చేసుకుంటాడు.

ఈ విషయంలో మనకు హనుమంతుడు స్ఫూర్తిప్రదాత. సీతాన్వేషణలో హనుమంతుడికి ముందుగా మైనాకుడు ఎదురై, తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తాడు. ఆ ఆహ్వానాన్ని ఆయన సున్నితంగా తిరస్కరించి, లంకకు చేరుకుంటాడు. అక్కడ తనకు శాప విముక్తి ప్రసాదించే వానరుడి కోసం లంకిణి ఎంతో కాలంగా నిరీక్షిస్తోంది. చివరకు హనుమ చేతిలో ఆమెకు శాపవిమోచన కలిగింది. అదే కాలమహిమ. కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుంది. కాలం ఎప్పుడూ తక్షణమే సత్ఫలితాలను ఇవ్వదు. అలాగని వెంటనే దుఃఖాలను కూడా ఇవ్వదు. ఎవరికి ఏ సమయంలో ఏది అనుకూలమో దాన్ని మాత్రమే ఇవ్వగలుగుతుంది.

శ్రీరామచంద్రుడికి మరుసటిరోజు పట్టాభిషేకం జరగబోతోందని అయోధ్యలో ప్రజలు ఎంతో ఆనందంగా గడిపారు. కానీ ఆ మర్నాడు... అదే సమయానికి సీతా రామ లక్ష్మణులు నార వస్త్రాలను ధరించి వనవాసానికి బయలుదేరుతారని ఎవరూ ఊహించలేదు. కానీ రాముడు వనవాసానికి వెళ్ళకపోతే రావణ వధ జరిగి ఉండేది కాదు కదా! కాలమహిమ అంటే అదే మరి! రామ దర్శనం కోసం శబరి పన్నెండేళ్ళపాటు నిరీక్షించింది. ఆ తరువాతే ఆమెకు రామదర్శనం అయింది. ఆమె పునీత అయింది, చివరకు పవిత్ర నదిగా మారింది.

మహా భారతాన్ని గమనిస్తే... మాయా ద్యూతంలో ఓడిన పాండవులు పన్నెండేళ్ళపాటు వనవాసం, ఒక ఏడాది అజ్ఞాత వాసం చేయవలసి వచ్చింది. అయితే వాళ్ళు కుంగిపోలేదు. ఆ కఠినతరమైన సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. వనవాస సమయంలోనే అర్జునుడు ఇంద్రకీలాద్రిపై తపస్సు చేసి, శివుణ్ణి మెప్పించి, పాశుపతాస్త్రాన్ని వరంగా పొందగలిగాడు. అదే విధంగా స్వర్గలోకంలో ఒక రోజు తన సన్నిధిలో ఉండడానికి నిరాకరించాడని అర్జునుణ్ణి ఏడాదిపాటు బృహన్నలగా మారిపోతావని ఊర్వశి శపించింది. ఆ శాపాన్ని ఆయన వరంగా మార్చుకున్నాడు. అజ్ఞాతవాస సమయంలో... విరాట రాజు కొలువులో నాట్యాచార్యుడిగా చేరి... ఆ శాపాన్ని ఉపయోగించుకున్నాడు. సాక్షాత్తూ నారాయణుడైన కృష్ణుడే కంసుడు, శిశుపాలుడు తదితర దుష్టుల్ని శిక్షించడానికి సమయం తీసుకున్నాడు. పాపం పండితే కాదని ఫలితం బయటకు రాదన్నది సత్యం.కాలం మనల్ని కొన్ని సందర్భాల్లో కష్టపెట్టినా... ఆ తరువాత తగిన ఫలితాన్ని తప్పక ఇస్తుంది. ఆ ఫలితాన్ని పొందడానికి ముందు మనకు ఎదురయ్యే గడ్డు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దానికోసం మనకు కావలసింది ఓర్పు. ఓర్పు స్థానంలో ఉదాసీనత ఏర్పడితే... కాలం సత్ఫలితాలను ఇవ్వదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ప్రస్తుతం పరిగెడుతున్న కాలంతో మనం సహజీవనం చేస్తున్నాం. ఈ ప్రహసనంలో దుఃఖం మనకు చేరువైన వెంటనే... దానికి సరైన నివారణ వెతకడానికి ప్రయత్నించాలి. అప్పుడు తప్పకుండా విజయం వరిస్తుంది. కాబట్టి కాలాన్ని గౌరవిద్దాం. కాలంతోపాటు పయనిస్తూ... కష్టాలు ఎదురైనప్పుడు వాటికి ఎదురీదుదాం. పట్టుదలతో ముందుకు సాగితే విజయం లభిస్తుంది. కాలం ఎప్పుడూ మనకు అర్హమైన విజయాన్ని ఇవ్వకుండా ఉండదని గుర్తు పెట్టుకొని ముందుకు సాగినప్పుడు జీవితం ఫలప్రదం అవుతుంది.

కాలం మనల్ని కొన్ని సందర్భాల్లో కష్టపెట్టినా... ఆ తరువాత తగిన ఫలితాన్ని తప్పక ఇస్తుంది. ఆ ఫలితాన్ని పొందడానికి ముందు మనకు ఎదురయ్యే గడ్డు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దానికోసం మనకు కావలసింది ఓర్పు. ఓర్పు స్థానంలో ఉదాసీనత ఏర్పడితే... కాలం సత్ఫలితాలను ఇవ్వదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్ గురువారం 28 నవంబర్ 2024


## చలి చంపుతున్న చమక్కులో...

చలి కాలంలో చలిని తప్పించుకుంటూ, ఫ్యాషన్‌గా కనిపించే దుస్తులు ఎంచుకోవాలి. తాజా పోకడలకు తగ్గట్టుగా, అందరి ఆదరణ అందుకుంటున్న శీతాకాలానికి తగిన అందమైన దుస్తులు ఇవే...

స్కార్ఫ్‌: స్కార్ఫ్‌లు చలి నుంచి వెచ్చదనాన్నీ, సౌకర్యాన్నీ అందిస్తాయి. కాబట్టి చలి కాలం చున్నీలా స్కార్ఫ్‌ను మెడలో వేలాడదీసుకోవచ్చు. మెడ చుట్టూ చుట్టి ఫ్యాషన్ ట్రెండ్‌నూ సృష్టించవచ్చు.



పొడవాటి లెహంగా: పొడవాటి లెహంగాలు ఈ కాలంలో వెచ్చదనాన్ని అందించడంతో పాటు ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తాయి. కాబట్టి ఆకట్టుకునే రంగులతో కూడిన ఈ లెహంగాలను ఎంచుకోవాలి. వీటికి తగ్గట్టు పదాలకు చదునైన చెప్పులు ధరించాలి.

జాకెట్‌: తోలు, నూలు మొదలైన పదార్థాలతో తయారైన జాకెట్ ఎంచుకుంటే ఈ కాలంలో వెచ్చగా, ఆకర్షణీయంగా కనిపించవచ్చు. అయితే ధరించే జాకెట్ భుజాలు దిగిపోకుండా ఉండేలా చూసుకోవాలి. జాకెట్ ఒంటికి హత్తుకుపోయినట్లు ఉన్నప్పుడే చూడముచ్చటగా ఉంటుంది. జాకెట్‌కు సరిజోడుగా బూట్లు బాగుంటాయి.

స్టోల్‌: ఇది కలకాలం కొనసాగే ఫ్యాషన్. కాబట్టి మందంగా ఉండే ఊలుతో తయారైన స్టోల్ ఎంచుకోవాలి.

స్వెటర్‌: చలి దుస్తులంటే గుర్తుకొచ్చేవి స్వెటర్లే! అయితే సౌకర్యానికి పెద్ద పీట వేస్తూ, దుస్తుల్లో కలిసిపోయినట్టు కనిపించే స్వెటర్స్ అందుబాటులో ఉంటున్నాయి. అలాంటి వాటిని ఎంచుకుంటే రెట్టింపు ఆకర్షణీయంగా కనిపించడం ఖాయం.

## మేనరికాలు, బావా-మర్దళ్ల పెళ్ళిళ్లు చాలా డేంజర్..





మేనరికాలు, బావా-మర్దళ్ల పెళ్ళిళ్లు చాలా డేంజర్.. సైన్స్ చెబుతున్న షాకింగ్ నిజాలు..

చాలామంది బావా మర్దళ్లు, లేదంటే మావయ్యను, కజిన్స్‌ని పెళ్ళి చేసుకోవడం లాంటివి మనం చూస్తుంటాం. ఇది మన సర్కిల్‌లో ఎక్కువగానే కనిపిస్తుంది. అయితే, ఇలా చేసుకోవడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయి. దీన్ని కాన్‌శాన్‌గ్వినిట అని పిలుస్తారు. కాన్‌శాన్‌గ్వినిటీ అంటే రక్తసంబంధం, దగ్గర బంధువులను వివాహం చేసుకోవడం. ఈ తరహా పెళ్ళిళ్లు భారత్ లో సుమారు 13.6శాతం జరుగుతున్నాయి. సౌతిండియాలో అత్యధికంగా 53 శాతం ఇలాంటి వివాహాలే జరుగుతున్నాయని లెక్కలు చెబుతున్నాయి. మరీ ముఖ్యంగా దక్షిణ భారత దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఇలాంటి పెళ్ళిళ్లు జరుగుతున్నాయి.

జన్యు సంబంధిత వ్యాధులు..

కాన్‌శాన్‌గ్వినిటీ వల్ల పిల్లల్లో శారీరక, మానసిక సమస్యలు 30శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ తరహా జంటలకు పుట్టిన పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగడం ఆలస్యం అవుతుంది. నాడీ సమస్యలు కూడా వీరిలో ఎక్కువగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దగ్గర బంధువులను పెళ్ళి చేసుకోవడం వల్ల వారి పిల్లల్లో జన్యు సంబంధిత వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయని డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు.

**చిన్నతనంలోనే..**

థలాసీమియాతో పాటు సిస్టిక్ ఫైబ్రోసిస్ సమస్యలు కూడా వస్తాయి. సిస్టిక్ ఫైబ్రోసిస్ వ్యాధి ఊపిరితిత్తులకు సంబంధించిన డిజీజ్. ఇక ఈ తరహా పెళ్ళిళ్లు చేసుకున్న వారి పిల్లలు చిన్నతనంలో మరణించే అవకాశాలు కూడా ఉన్నాయి. నవజాత శిశువు మరణాలు కూడా ఎక్కువేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక గర్భస్రావాల ఛాన్సులు కూడా అధికంగా ఉంటాయి.

నిజానికి ఈ కాన్‌శాన్‌గ్వినిటీ కొన్ని మతాలు సంప్రదాయాలతో ముడిపడి ఉన్న అంశం. ఇస్లామిక్ సంప్రదాయాల కారణంగా ముస్లిం దేశాలలో కాన్‌శాన్‌గ్వినిటీ రేటు ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు పాకిస్తాన్‌లో 61శాతం, కువైట్ 54శాతం పెళ్ళిళ్లు బంధువుల మధ్యే జరుగుతాయి. ఇక విభిన్న సంస్కృతులు కలిగిన దేశాల్లో ఈ రేటు చాలా చాలా తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు అమెరికా, రష్యాలలో ఈ రేటు 0.1శాతం మాత్రమే ఉంటుంది. అక్కడ పిల్లలకు జన్యుపరమైన వ్యాధులు రావడం అందుకే అరుదుగా జరుగుతుంటుంది.

## భార్య భర్త ఫోన్ చెక్ చేయవచ్చా.. మన చట్టం ఏం చెబుతుంది..



ఈ రోజుల్లో దాదాపు ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా యాప్ లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. మార్నింగ్ లేచినప్పుడు నుండి నైట్ పడుకునే వరకు వాటితోనే టైం స్పెండ్ చేస్తున్నారు. అయితే, పెళ్లయ్యాక కొంతమంది తమ జీవిత భాగస్వామికి సంబంధించిన ప్రతిదానిపై తమకు హక్కు ఉందని భావిస్తారు. కాబట్టి వారు తమ జీవిత భాగస్వామి యొక్క వ్యక్తిగత విషయాలలో కూడా జోక్యం చేసుకుంటారు. కొన్నిసార్లు భార్యాభర్తలు ఒకరి వాట్సాప్ లేదా ఇతర సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేయడం ప్రారంభిస్తారు.

**భారత చట్టం ఏం చెబుతోంది? :**

న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం , ప్రతి ఒక్కరికీ గోప్యత హక్కు ఇవ్వబడింది. దీని ప్రకారం ఏ వ్యక్తి తన జీవిత భాగస్వామి ఫోన్ లేదా సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేయలేరు. తప్పక చూడాలంటే ముందుగా జీవిత భాగస్వామి అనుమతి తీసుకోవడం చాలా ముఖ్యం.

**ఆర్టికల్ 21 అంటే ఏమిటి?:**

మన దేశంలోని చట్టం ప్రకారం ప్రతి వ్యక్తికి తన వ్యక్తిగత విషయాలను ఇతరుల నుండి దాచడానికి పూర్తి హక్కు ఉంటుంది. 2017లో మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా గోప్యత హక్కు చాలా ముఖ్యమైనదని, దానిని ఎప్పటికీ తీసివేయలేమని చెప్పింది.




## ఆయిల్‌తో చర్మం కాంతివంతం



కొబ్బరి నూనె అర కప్పు అలోవెరా ఆకు సగం ఉల్లిపాయలు రెండు ఉసిరిపొడి రెండు టీ స్పూన్లు శీకాయ పొడి రెండు టీ స్పూన్లు పాత్రలో కొబ్బరి నూనె సన్నని మంట మీద పెట్టాలి. దీంట్లో ఆమ్లా పౌడర్, శీకాకాయ్ పౌడర్ ఒకదాని తరవాత ఒకటి వేసి కలపాలి. రెండు నిమిషాల తరవాత కాగుతున్న నూనె మిశ్రమంలో ఆలోవెరా ఆకును చిన్న ముక్కలుగా కట్ చేసి వేయాలి.

మిశ్రమం మరుగుతుండగా ఉల్లిపాయ ముక్కలు వేసి అయిదు నిమిషాలు మరిగించి దింపేయాలి. నూనె మిశ్రమం చల్లారిన తరవాత బాటిల్‌లో నిల్వ చేసుకోవాలి. అవసరమయినప్పుడు ఈ మిశ్రమం బాడీకంతటికీ పట్టించాలి. 30 నిమిషాల తరవాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఇలా వారానికి ఒక్కసారి చేస్తే శరీరం కాంతివంతం అవుతుంది.

గమనిక: కొబ్బరినూనెకు బదులుగా ఆలివ్ ఆయిల్, నువ్వుల నూనె, బాదం నూనెలను కూడా ఉపయోగించవచ్చు.



## నవమాసాలు...ఆ నాలుగు సమస్యలు!

గర్భం దాల్చినవారిలో కొందరికి నవమాసాల ప్రయాణం ఏ సమస్యా లేకుండా సజావుగా సాగిపోతే.. మరికొందరిలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. మధుమేహం, రక్తస్రావం కనిపించడం, నెలలు నిండకుండానే నొప్పులు, బరువు పెరగడం.. లాంటివి అందులో కొన్ని. వాటితో కాబోయే అమ్మలు బెంబేలెత్తిపోతారు. కానీ చెప్పిన జాగ్రత్తలు తీసుకుంటూ.. జీవనవిధానంలో కొన్ని మార్పులు చేసుకోగలిగితే గనుక... ఏ ఇబ్బందీ లేకుండా పండంటి పాపాయిని చేతుల్లోకి తీసుకోవడం పెద్ద సమస్య కాదంటారు వైద్యులు.

గర్భధారణ సమయంలో మధుమేహం ఎదురైతే గనుక దాన్ని జస్టేషినల్ డయాబెటీస్ అంటారు. అలాంటివారు గైనకాలజిస్టుతోపాటూ, ఎండోక్రైనాలజిస్టు పర్యవేక్షణలో ఉండాలి. పీసీఓఎస్ (పాలిసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్), అధికబరువూ, కుటుంబంలో మధుమేహం ఉన్నా ఇది రావచ్చు. ఒకవేళ గర్భధారణకు ముందే ఈ సమస్య ఉంటే వైద్యులకు ఆ మాట చెప్పాలి. ఇన్సులిన్ రక్తంలో చక్కెరస్థాయుల్ని అదుపులో ఉంచుతుంది. కొన్నిసార్లు క్లోమగ్రంథి ఇన్సులిన్‌ని ఎక్కువగా ఉత్పత్తి చేయలేదు. దాంతో మధుమేహం వస్తుంది. అది లేకపోవడం వల్ల రక్తంలో చక్కెరస్థాయులు పెరుగుతాయి. కాబట్టి గర్భం దాల్చినప్పుడు ఈ సమస్య ఉంటే గనుక దాన్ని అదుపులో ఉంచేలా చూసుకోవాలి. లేదంటే పుట్టబోయే పాపాయికి కూడా ప్రమాదకరమే. కడుపులో బిడ్డ బాగా బరువు పెరగడం, నెలలు నిండకుండానే కాన్పు, అబార్షన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. కొన్నిసార్లు పాపాయికి సరిగ్గా ప్రాణవాయువు కూడా అందదు. దాంతో నెలలు గడిచాక బిడ్డ దక్కకపోయే ప్రమాదం ఉంటుంది. తల్లికయితే మూత్రపిండాలూ, కంటి సమస్యలు ఎదురుకావచ్చు. అందుకే నిర్లక్ష్యం చేయకూడదు.

ఆహారంలో మార్పులతోపాటూ: ముందునుంచీ సమస్య ఉన్నా.. గర్భధారణ సమయంలో ఎదురైనా కాబోయే తల్లి వైద్యులు చెప్పినట్లు అయితే మాత్రలు వేసుకోవాలి... లేదా ఇన్సులిన్‌ని తీసుకోవాలి. చాలామంది ఇన్సులిన్‌ని ఇంజెక్షన్ రూపంలో తీసుకోవడం వల్ల పాపాయికి ప్రమాదం అనుకుంటారు కానీ కాదు. రక్తంలో చక్కెరస్థాయులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదం



రావచ్చు కానీ... ఇన్సులిన్‌తో కాదు. ఒక స్త్రీకి మధుమేహం ఉండి గర్భం దాలిస్తే.. ఆమెకు ఆ సమయంలో ఇన్సులిన్ అవసరం చాలా ఎక్కువగా ఉంటుంది. అప్పుడే రక్తంలో చక్కెరస్థాయులు అదుపులో ఉంటాయి. వైద్యులు ఒకవేళ దాని మోతాదు పెంచినా కూడా ధైర్యంగానే తీసుకోవచ్చు. వాస్తవానికి నెలలు గడిచేకొద్దీ ఆ అవసరం ఇంకా పెరగొచ్చు. రోజులో రెండుసార్లు తీసుకోవాల్సి రావచ్చు. దాంతోపాటూ ఆహారంలో నియమాలూ తప్పనిసరి. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వేళకు తినేయాలి. రక్తంలో చక్కెరస్థాయులు తగ్గితే.. ఎదురయ్యే లక్షణాలపై కాస్త అవగాహన పెంచుకోవాలి. వ్యాయామం చేయాలి. అప్పుడే రక్తంలో చక్కెరస్థాయులు అదుపులోకి వస్తాయి. వెంట చక్కెర తీసుకెళ్తే.. ఎప్పుడయినా తగ్గినా ఇబ్బంది ఉండదు. కళ్లు తిరుగుతున్నట్టు అనిపించినా, అలసిపోయినట్లుగా ఉన్నా వెంటనే ఏదో ఒకటి తినాలి. పండ్లూ, కూరగాయముక్కలూ, తృణధాన్యాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

**రక్తస్రావం కనిపిస్తోంటే...**

ఈ సమస్యను అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కొన్నిసార్లు వెరికోస్ వెయిన్స్ సమస్య జననాంగాల దగ్గర ఉన్నప్పుడు కూడా ఇలా రక్తస్రావం కనిపించడం సహజం. అలాంటప్పుడు మలవిసర్జనకు వెళ్లినప్పుడు వాచిన సిరల నుంచి రక్తస్రావం అవుతుంది. మలబద్ధకం ఉండి, బలవంతంగా మలవిసర్జనకు వెళ్లినప్పుడు కూడా రక్తస్రావం కనిపించొచ్చు.

చికిత్స ఏంటంటే: ముందు రోజూ ఎనిమిది నుంచి పదిగ్లాసుల నీటిని తప్పనిసరిగా తాగాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. నడక, యోగా, ఈత ఇలా ఏదో ఒకటి చేయడం వల్ల మలబద్ధకం అదుపులోకి వస్తుంది. పీచుశాతం ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవాలి. ఓట్‌మీల్, బ్రౌన్‌రైస్, పొట్టుతీయని గోధుమలతో చేసిన బ్రెడ్, పాస్తా లాంటివి తినాలి. తాజా పండ్లను చెక్కుతో సహా తీసుకోవాలి. అలాగే కిస్‌మిస్, ఆప్రికాట్లూ, క్యారెట్, ముల్లంగి క్యాబేజీ లాంటివి వీలైనంత ఎక్కువగా తీసుకుంటే మలబద్ధకం అదుపులోకి వస్తుంది. కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తినేలా చూసుకోవాలి. మలవిసర్జన మార్గంలో నెత్తురు గడ్డకట్టి ఉన్నా కూడా ఇలా అవుతుంది కాబట్టి నివారించేందుకు వైద్యులు క్రీంలు సూచిస్తారు. వెరికోస్ వెయిన్స్ ఉన్నచోట అప్పుడప్పుడూ ఐస్‌ప్యాక్‌లు పెట్టడం వల్ల కొంత ఉపశమనంగా ఉంటుంది.

**అధిక బరువూ సమస్యే...**

చాలామంది మహిళలు ఈ సమయంలో ఇద్దరి కోసం తినడం వల్ల ఐదారు నెలలు గడిచేసరికి బరువు పెరుగుతారు. గర్భధారణకు ముందు బరువుంటే గనుక ఒకసారి చూసుకోవాలి. మొదటి నెల నుంచీ జాగ్రత్త తీసుకోవాలి. ఎందుకంటే అధికబరువున్నవారిలో అబార్షన్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే గుండె జబ్బులూ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందీ, అధికరక్తపోటు, మధుమేహం, నిద్రపట్టక అసౌకర్యం వంటి సమస్యలూ తప్పవు. పైగా ఇలాంటివారికి ఎక్కువగా సిజేరియన్ చేయాల్సి రావచ్చు. బాగా బరువు పెరిగితే గనుక స్కానింగ్ సమయంలో పాపాయి ఆరోగ్యాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోవచ్చు. దాంతో పాపాయికి సంబంధించిన సమస్యలు తెలియక కొన్నిసార్లు తొమ్మిది నెలలు గడిచాక బిడ్డ గర్భసంచిలోనే చనిపోయే ప్రమాదం కూడా ఉంటుంది.

## వేడి తగ్గించే వినూత్న పదార్థం!



నాటింగ్‌హామ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఓ వినూత్న ఆవిష్కరణ చేశారు. తనంతట తానే ఉష్ణోగ్రతను తగ్గించుకునే ఓ పదార్థాన్ని తయారు చేయగలిగారు. అంతేకాదు.. ఈ పదార్థంతో కాలిన గాయాలకు మెరుగైన చికిత్స కల్పించవచ్చు... అంతరిక్షంలో రేడియోధార్మికత తదితర శక్తుల నుంచి రక్షణ పొందవచ్చు కూడా. కృత్రిమ ప్లాస్టిక్... అతిసూక్ష్మస్థాయి చానెళ్లు.. కొన్ని ద్రవాలతో రూపొందిన ఈ కొత్త పదార్థం ధర్మాన్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్చుకోవచ్చు.మొక్కలు, మానవ శరీరాల మాదిరిగా పనిచేసే ఈ పదార్థం కాలిన గాయాల నుంచి వేడిని తొలగించేందుకు బాగా ఉపయోగపడుతుందని.. తద్వారా గాయం తొందరగా మానేందుకు అవకాశం ఏర్పడుతుందని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త డాక్టర్ మార్క్ ఆల్ట్‌సన్. అంతేకాకుండా.. అంతరిక్ష ప్రయాణాల్లో సౌర రేడియోధార్మికత కారణంగా వేడి విపరీతంగా పెరిగిపోతూంటుందని.. ఈ వేడిని క్రమ పద్ధతిలో తగ్గించడం.. ఒక దగ్గర కేంద్రీకృతమయ్యేలా చేయడం.. ఆ తరువాత ఆ వేడిని విద్యుత్తుగా మార్చగలగడం ఈ పదార్థం ప్రత్యేక లక్షణమని వివరించారు. ప్రస్తుతం తాము ఈ పదార్థాన్ని పరిశోధనశాలలో ప్రయోగాత్మకంగా పరిశీలించి చూశామని.. తగినన్ని నిధులు సమకూర్చుకున్న తరువాత వాణిజ్య స్థాయిలో పరిశోధనలు చేస్తామని వివరించారు.

**మూర్ఛను ముందుగా గుర్తించే పరికరం...**

మూర్ఛ లక్షణాలు ఎప్పుడు కనిపిస్తాయో చెప్పడం కష్టం. ఏమాత్రం ముందు తెలిసినా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనవసరమైన గాయాలు, ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చు. ఐండోహొవెన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఇప్పుడు అచ్చంగా అలాంటి యంత్రాన్ని తయారు చేశారు. చేతి కంకణం మాదిరిగా తొడుక్కునే ఈ యంత్రాన్ని తాము 28 మంది రోగులపై పరీక్షించి సత్ఫలితాలు సాధించామని... మూర్ఛ వచ్చే ముందు ఈ యంత్రం ఓ అలారం మోగిస్తుందని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త డాక్టర్ జొహాన్ అరెండ్స్ తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్ గురువారం 28 । నవంబర్ । 2024







# దేశీయ సూచీలకు లాభాల జోరు.. భారీ లాభాల్లో అదానీ షేర్లు..



**ముంబై - నవభూమి**కొద్ది రోజులుగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటూ భారీ నష్టాలను చవిచూసిన అదానీ షేర్లు తిరిగి పుంజుకున్నాయి. అదానీకి చెందిన చాలా సంస్థల షేర్లు అప్పర్ సర్క్యూట్‌కు చేరుకున్నాయి. బుధవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ కంపెనీల విలువ 90 వేల కోట్లకు పైగా పెరిగింది. అదానీ షేర్లు రాణింపుతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాలు అందుకున్నాయిదేశీయ సూచీలు బుధవారం లాభాల బాటలో పయనించాయి. ఉదయం లాభాల్లో మొదలైన సూచీలు కొంత ఒడిదుడుకులు ఎదుర్కొని లాభాల్లోనే రోజును ముగించాయి. మరోవైపు కొద్ది రోజులుగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటూ భారీ నష్టాలను చవిచూసిన అదానీ షేర్లు తిరిగి పుంజుకున్నాయి. అదానీకి చెందిన చాలా సంస్థల షేర్లు అప్పర్ సర్క్యూట్‌కు చేరుకున్నాయి. బుధవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ కంపెనీల విలువ 90 వేల కోట్లకు పైగా పెరిగింది. అదానీ షేర్లు రాణింపుతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాలు అందుకున్నాయి మంగళవారం ముగింపు (80, 0049)తో పోల్చుకుంటే 100 పాయింట్లకు పైగా లాభంతో 80, 121 వద్ద బుధవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాస్తా ఒడిదుడుకులను ఎదుర్కొంది. మధ్యాహ్నం వరకు లాభనష్టాలతో దోబూచులాడింది. 79, 844 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అలాగే ఒక దశలో 500 పాయింట్లకు పైగా లాభపడి 80, 511 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు 230 పాయింట్ల లాభంతో 80, 234 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 80 పాయింట్ల లాభంతో 24, 274 వద్ద స్థిరపడింది.

# మీ ఆధార్‌ను వెంటనే అప్‌డేట్ చేసుకోండి.. లేకపోతే మీకే నష్టం



**ముంబై - నవభూమి**మీరు ఆధార్ కార్డ్ తీసుకుని 10 ఏళ్లు దాటిందా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే అలాంటి వారు ఆధార్ తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి. అందుకోసం ఉచితంగా అప్‌డేట్ చేసుకునే గడువు సమీపిస్తోంది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆధార్‌ను ఉచితంగా అప్‌డేట్ చేయడానికి డిసెంబర్ 14, 2024ని చివరి తేదీగా నిర్ణయించింది. అంటే ఆధార్‌ను ఉచితంగా అప్‌డేట్ చేయడానికి మీకు కేవలం మూడు వారాలు మాత్రమే సమయం ఉంది. ఈ తేదీలోగా మీరు మీ ఆధార్‌ను అప్‌డేట్ చేయకపోతే, మీరు డబ్బు చెల్లించి తర్వాత చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్‌ను అప్‌డేట్ చేయాలని నిరంతరం పౌరులకు విజ్ఞప్తి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో 10 సంవత్సరాల క్రితం ఆధార్ తీసుకున్న వారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తుంది.

# ఏటీఎంలలో సాంకేతిక సమస్యతో లక్షల రూపాయలు లూటీ.. అలర్ట్ చేసిన బ్యాంక్



**ముంబై-నవభూమి:**సైబర్ నేరస్థులు రోజుకో విధంగా మోసం చేసి దోచుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మరో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ ఏటీఎంలలో సాంకేతిక లోపాన్ని హ్యాకర్లు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ లోపం ద్వారా హ్యాకర్లు ప్రజల డెబిట్ కార్డులను వినియోగించి మోసం చేస్తున్నారు. కేరళలో ఇలాంటివి అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. దీనిపై వినియోగదారులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేశారు. నివేదిక ప్రకారం తిరువనంతపురంలోని అనేక నుంచి హ్యాకర్లు ఈ మోసానికి పాల్పడ్డారు. ఈ ఘటన కోట్లాది మంది ఎస్‌బీఐ వినియోగదారులను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.

**సాంకేతిక లోపం అంటే ఏమిటి?**

SBI లేదా ఏదైనా బ్యాంకు ATM మెషీన్‌లో కార్డ్, నమోదు చేసిన తర్వాత డబ్బు విత్‌డ్రా చేయబడుతుంది. హ్యాకర్లు కూడా అదే విధానాన్ని అనుసరిస్తున్నారు. కానీ డబ్బును విత్‌డ్రా చేస్తున్నప్పుడు, వారు మెషీన్‌లో ఒక నోట్‌ను వదిలివేస్తారు. దీని కారణంగా మెషిన్ ఖాతా నుంచి డబ్బు తీసుకోబడలేదని, మిగిలిన నోటు మెషీన్‌కు తిరిగి వస్తుంది. దీని కారణంగా ఎవరి ఖాతా నుంచి డబ్బు తీసివేయబడదు. కానీ %ూవీ% మెషిన్ నుంచి మాత్రం డబ్బు పోతుంది.

పలువురి ఖాతా నుంచి..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం మెషీన్‌లలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఇద్దరు వ్యక్తులు రూ. 2.52 లక్షలు కోల్పోయారు. అయితే దొంగిలించబడిన డెబిట్ కార్డుల ద్వారా ఈ మోసం జరిగినట్లు తెలుస్తోంది. ఇందులో ఎవరికీ క్లూ కూడా లభించదు. స్కామర్లు మొదట ఆ వ్యక్తుల డెబిట్ కార్డులను దొంగిలిస్తారు.

డబ్బు తీసిన వెంటనే

ఆ తర్వాత ఏటీఎం మెషీన్‌లో సాంకేతిక లోపం తలెత్తిందని డబ్బులు డ్రా చేసుకుంటారు. సాధారణంగా ఏదైనా ఖాతా నుంచి డబ్బు తీసిన వెంటనే, వినియోగదారులకు వస్తుంది. అందులో డబ్బు తీసివేయబడుతుందనే సమాచారం వస్తుంది. కానీ ఈ సాంకేతిక లోపం కారణంగా వినియోగదారుల ఖాతా నుంచి డబ్బు తీసుకున్నా కూడా వారికి సందేశం రావడం లేదు. ఆ క్రమంలో పలువురి ఖాతాల నుంచి డబ్బులు మాయమయ్యాయి.

సీసీటీవీ పరిశీలించగా

ఏటీఎం నుంచి డబ్బులు డ్రా అయినట్లు బ్యాంకు గుర్తించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత బ్యాంకు ఉద్యోగులు ఏటీఎం మెషీన్‌లో అమర్చిన సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. సాంకేతిక లోపాన్ని అవకాశంగా తీసుకుని మోసగాళ్లు చాలా తెలివిగా బ్యాంకును మోసం చేసినట్లు తేలింది. పలు ఏటీఎం మిషన్లతో ఇలా మోసానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను గుర్తించారు. దొంగిలించిన ఏటీఎం కార్డులతోనే ఇదంతా చేస్తున్నట్టు గుర్తించారు.

మీ కార్డ్ పోయిందా..

మీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే బ్యాంకును సంప్రదించి దాన్ని బ్లాక్ చేసుకోండి

మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఉండండి

మీరు ఏదైనా తెలియని ఉపసంహరణను గమనించినట్లయితే, వెంటనే బ్యాంక్‌ని సంప్రదించండి

బ్యాంక్ నుంచి డబ్బు విత్‌డ్రా చేయబడి, మీకు మెసేజ్ రాకుంటే, బ్యాంక్‌ని సంప్రదించి, మీ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోండి

మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేస్తున్నప్పుడు, ఉపసంహరణ, ఇతర సేవలకు సంబంధించిన సందేశాలను స్వీకరించడానికి మీ సమ్మతిని టిక్ చేయండి

# చిన్న పట్టణాలు, గ్రామీణ భారతదేశంలో ప్రగతి సేవింగ్స్ ఖాతాను ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్




**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతదేశంలోని గ్రామీణ చిన్న పట్టణాల ప్రజల బ్యాంకింగ్ అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రగతి సేవింగ్స్ ఖాతాను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రకటించింది. చిన్నపట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో 51 శాతం శాఖలతో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు మద్దతునిస్తూ, ఆర్థిక చేరికను ప్రోత్సహిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ప్రగతి సేవింగ్స్ ఖాతా రైతులతో సహా (సంప్రదాయ, పశువుల పెంపకం, మత్స్య, పౌల్ట్రీ పాడి పరిశ్రమలో ఉన్నవారు), స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, గ్రామీణులు, స్వయం సహాయకులతో సహా సమూహాలు సహకార సంస్థలతో కలిసి భారతదేశ వ్యవసాయ రంగానికి సమగ్ర బ్యాంకింగ్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ చిన్నపట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలోని 4600o బ్రాంచ్‌లు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ఉత్పత్తిని భారతదేశ జనాభాలో మూడింట రెండు వంతులకి చేరుకునేందుకు టచ్ పాయింట్‌లుగా పనిచేస్తాయి. ఇంకా, కొత్త ఆఫర్ బిగ్‌హాట్‌తో భాగస్వామ్యం, 17 మిలియన్ల రైతులకు తగ్గింపులు, మెరుగైన ఉత్పాదకత కోసం వ్యవసాయ వనరులను పొందడం వంటి అనేకమైన, పరిశ్రమలో- మొదటి ఫీచర్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. అదనంగా, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ భాగస్వామ్యంతో టూ-వీలర్ లోన్ ట్రాక్టర్ లోన్ గోల్డ్ లోన్, గోల్డ్ కార్డ్ ఉత్పత్తులు పశువుల బీమాపై డిస్కౌంట్డ్ అసెట్ ఆఫర్‌లతో సహా బ్యాంక్ విస్తృత శ్రేణి క్యూరేటెడ్ ప్రతిపాదనలను అందిస్తుంది. అదనంగా, అర్హత కలిగిన వినియోగదారుల వివిధ అవసరాలతో పాటు వృద్ధి చెందుతున్న వ్యవసాయదారుల అవసరాలను పరిష్కరించేందుకు, వినియోగదారుల కస్టమర్‌ల కోసం క్యూరేటెడ్ ఆఫర్ అయిన విశేష్ ద్వారా బ్యాంక్ అందించే ప్రత్యేకమైన ఆఫర్‌కు యాక్సెస్‌ను కలిగి ఉంటారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రగతి సేవింగ్స్ ఖాతా పొదుపు ఖాతాలు, క్రెడిట్ సపోర్ట్, డిజిటల్ బ్యాంకింగ్ సాధనాలు, బీమా ప్రభుత్వ రాయితీలకు యాక్సెస్‌తో సహా తగిన పరిష్కారాలను అందించడం ద్వారా వ్యవసాయ సముదాయాలకు ఆర్థిక సేవల అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించడంపై బ్యాంక్ దృష్టి సారించడంతో, ఈ ప్రయత్నం ద్వారా వ్యవసాయ సాంకేతికతలు, నాణ్యమైన ఇన్‌పుట్‌లు, ఆర్థిక వనరులకు మెరుగైన ప్రాప్యతతో రైతులకు గ్రామీణ నివాసితులకు సాధికారతనిస్తుంది. దీనితో పాటు ఆర్థిక చేరికను ముందుకు కొనసాగేలా చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

ప్రగతి సేవింగ్స్ ఖాతా ముఖ్య లక్షణాలు:

✓ **ప్రత్యేక తగ్గింపులు:** బిగ్‌హ్యాట్‌తో హెచ్‌డీఎఫ్‌సీ భాగస్వామ్యం దాని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా వ్యవసాయ సాధనాలు, విత్తనాలు ఎరువులపై ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. రైతులకు పోటీ ధరలలో, మెరుగైన నాణ్యమైన ఉత్పత్తులకు అందుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.

✓ అనుకూలమైన ఆఫర్‌లు: ప్రగతి సేవింగ్స్ ఖాతా గ్రామీణ, చిన్నపట్టణాలలోని వినియోగదారులకు తక్కువ నిర్వహణ అవసరాలు ప్రత్యేక ప్రయోజనాల వంటి అనుకూలీకరించిన ఫీచర్‌లతో వస్తుంది.

మెరుగైన డిజిటల్ యాక్సెస్: ఈ ఉత్పత్తితో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం. బ్యాంకింగ్ ఆర్థిక నిర్వహణను సులభతరం చేసే సాంకేతికతను అందిస్తూ, గ్రామీణ నివాసులను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. "హెచ్‌డీఎఫ్‌సీ ఆర్థిక చేరిక వ్యవసాయ సాధికారతకు కట్టుబడి ఉంది. మా ప్రగతి సేవింగ్స్ ఖాతా ద్వారా, ఉత్పాదకతను మెరుగుపరచడానికి, రుణాన్ని పొందడానికి, సాధించడానికి సాధనాలు, వనరులతో రైతులు గ్రామీణ వర్గాల సాధికారత కోసం బిగ్‌హాట్‌తో మా భాగస్వామ్యం వంటి అనేకమైన పరిశ్రమలో మొదటి అంశాలను మేము పరిచయం చేస్తున్నాము. మెరుగైన ఆర్థిక ఫలితాలు గ్రామీణాభివృద్ధికి తోడ్పడే స్థానిక సముదాయాలను ఉద్ధరించే సమ్మిళిత స్థిరమైన పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని హెచ్‌డీఎఫ్‌సీ పేమెంట్స్, లయబిలిటీ ప్రొడక్ట్స్, కన్స్యూమర్ ఫైనాన్స్ మార్కెటింగ్ కంట్రీ హెడ్ - పరాగ్ రావు వివరించారు.

# ఫిట్‌నెస్, హెరిటేజ్ సస్టైనబిలిటీని ఆచరించుకునేందుకు సైక్లిస్టులను హైదరాబాద్‌లో తీసుకువస్తున్న హెచ్‌సీఎల్ గ్రూప్





**హైదరాబాద్-నవభూమి:**హెచ్‌సీఎల్ గ్రూప్ డిసెంబరు 15న అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న హెచ్‌సీఎల్ సైక్లోథాన్‌కు ముందస్తుగా హైదరాబాద్‌లో ఆకర్షణీయమైన రెండు సైక్లింగ్ కార్యక్రమాలను నిర్వహించింది. ఫిట్‌నెస్, పర్యావరణ సుస్థిరత నగరానికి ఉన్న ఘన వారసత్వం స్ఫూర్తిని ఆచరించుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నిజాంల నగరంగా వ్యవహరించే హైదరాబాద్, అభివృద్ధి చెందుతున్న దాని సైక్లింగ్ సంస్కృతి, విస్తృతమైన అంకితమైన సైక్లింగ్ ట్రాక్‌లతో సహా సైక్లింగ్-స్నేహపూర్వక మౌలిక సదుపాయాలను పెంపొందించడంలో తన నిబద్ధత కారణంగా హెచ్‌సీఎల్ సైక్లోథాన్‌కు హోస్ట్‌గా ఎంపికైంది. సైక్లింగ్ పట్ల నగరవాసుల్లో వృద్ధి చెందుతున్న అభిరుచి, శక్తివంతమైన సైక్లిస్ట్ సంఘంతో అనుసంధానం అయ్యేందుకు, స్థిరమైన పట్టణ రవాణా కోసం తన వంతు పాత్రను పోషించేందుకు అనువైన నేపథ్యాన్ని అందించింది. నవంబరు 10 24 ఉదయం జరిగిన #%ChangeYourGear% రైడ్స్‌లో సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గచ్చిబౌలిలోని పెడ్లర్స్ పాయింట్, సంజీవయ్య పార్క్ సమీపంలోని హెచ్‌బీసీ స్టేషన్, నెక్లెస్ రోడ్ కొండాపూర్‌లోని ది బైక్ ఎఫైర్‌తో సహా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి రైడ్‌లు ప్రారంభమయ్యాయి. ఇందులో పాల్గొన్న ఔత్సాహికులు ఐకానిక్ చార్మినార్ వద్ద సమావేశమయ్యారు. అక్కడి నుంచి అల్పాహారం కోసం సంజీవయ్య పార్క్‌కు వెళ్లే ముందు తేనీరు తాగి, ఫోటో సెషన్‌లో పాల్గొన్నారు. దీనితో పాటు, నవంబరు 10వ తేదీన నిర్వహించిన "సైకిల్‌పై సంచరిస్తూ హైదరాబాద్ చరిత్రను తెలుసుకోండి" పేరిట పర్యావరణ స్పృహను పెంపొందిస్తూ, ఐకానిక్ గోల్కొండ కోటతో సహా చారిత్రక మైలురాళ్లను అన్వేషించడంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రత్యేకమైన అనుభవాన్ని అందించింది. ఈ రైడ్‌లలో సైక్లింగ్ గ్రూపులు, రిక్రియేషనల్ రైడర్‌ల నుంచి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం కనిపించింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని స్వీకరించేందుకు, స్థిరమైన జీవనంపై అవగాహన పెంచేందుకు ఔత్సాహిక సముదాయాన్ని ఒకచోటకు చేర్చింది. ఈ సంఘటనల ద్వారా, హెచ్‌సీఎల్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌ను పెంపొందించడాన్ని, సానుకూల పర్యావరణ కార్యక్రమాలను ప్రేరేపించడాన్ని కొనసాగిస్తోంది.

# గోల్డ్ లవర్స్‌కి గుడ్ న్యూస్.. భారీగా తగ్గిన ధరలు



**హైదరాబాద్-నవభూమి:**దేశంలో వరుసగా రెండో రోజు కూడా బంగారం వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. గత వారం హెచ్చుతగ్గులకు లోనైన ఈ ధరలు ఈ వారం మాత్రం తగ్గుతూ వస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం నాటికి ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర రూ. 1310 తగ్గింది. తాజా పతనంతో ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.77,380కి చేరుకుంది. అంతకుముందు కూడా బంగారం ధర వెయ్యి రూపాయలు తగ్గడం విశేషం.

నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

ఈరోజు ఉదయం 6.25 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,230కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70,790కి చేరింది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 77,380కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 70,940కి చేరింది. మరోవైపు కిలో వెండి రేటు రెండు వేల రూపాయలు తగ్గింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలో ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)

చెన్నైలో రూ. 77,230, రూ. 70,790
వడోదరలో రూ. 77,280, రూ. 70,840
విజయవాడలో రూ. 77,230, రూ. 70,790
హైదరాబాద్‌లో రూ. 77,230, రూ. 70,790
ఢిల్లీలో రూ. 77,380, రూ. 70,940
బెంగళూరులో రూ. 77,230, రూ. 70,790
కేరళలో రూ. 77,230, రూ. 70,790
ముంబైలో రూ. 77,230, రూ. 70,790
కోల్‌కతాలో రూ. 77,230, రూ. 70,790
పూణేలో రూ. 77,230, రూ. 70,790

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు)

ఢిల్లీలో రూ. 89,400
హైదరాబాద్‌లో రూ. 97,900
విజయవాడలో రూ. 97,900
చెన్నైలో రూ. 97,900
అయోధ్యలో రూ. 89,400
ముంబైలో రూ. 89,400
కేరళలో రూ. 97,900
కోల్‌కతాలో రూ. 89,400
అహ్మదాబాద్‌లో రూ. 89,400
వడోదరలో రూ. 89,400
పాట్నాలో రూ. 89,400
సూరత్‌లో రూ. 89,400


# హెూండా నుంచి సరికొత్తగా యాక్టివా ఈవీ.. ఫీచర్లు చూస్తే అదిరిపోవాల్సిందే!



**ముంబై-నవభూమి:** ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయాలని అనుకునే వారికి గుడ్‌న్యూస్. ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్స్ ఇప్పుడు సరికొత్తగా ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకొస్తోంది. హెూండా యాక్టివా ఈ, క్యూసీ 1 పేరిట రెండు ఎలక్ట్రిక్ స్కూటర్‌లను విపణిలోకి తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో ఆ రెండు ఈవీ స్కూటర్లను ఇవాళ ప్రదర్శించారు.

హెూండా యాక్టివా ఈవీ.. రెగ్యులర్ యాక్టివా మోడల్ కంటే కొంచెం భిన్నంగా ఉంది. ఎల్‌ఈడీ హెడ్ ల్యాంప్‌తో పాటు సైడ్ ఇండికేటర్ల విషయంలో స్వల్ప మార్పులు చేశారు. ఇది స్వాపబుల్ బ్యాటరీతో వస్తుంది. ఇందులో రెండు 1.5 కిలోవాట అవర్ బ్యాటరీలను అమర్చారు. ఈ స్కూటర్ సింగిల్ ఛార్జ్‌తో 102 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. గరిష్టంగా గంటకు 80 మీటర్ల వేగంతో వెళ్లవచ్చు. స్టాండర్డ్, స్పోర్ట్స్, ఎకానమీ మోడ్‌లలో హెూండా యాక్టివా ఈవీ అందుబాటులోకి రానుంది. హెూండా క్యూసీ 1ను తక్కువ దూరం ప్రయాణించే వారిని దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేశారు. ఇది 1.5 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. సింగిల్ చార్జ్‌తో 80కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. గరిష్టంగా గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వెళ్లవచ్చు. ఈ రెండు ఈవీ స్కూటర్లకు సంబంధించిన ధరలు మాత్రం ఇంకా ప్రకటించలేదు. కాకపోతే వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి వీటి బుకింగ్స్‌ను ప్రారంభించనున్నారు. అప్పుడే ధరల వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

# స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్



**ముంబై-నవభూమి:** పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్‌ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

**ఇదీ సంగతి..**

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్‌ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్‌ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

జియో కస్టమర్లు

మైజియో యాప్‌కు వెళ్లాలి.

అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.

'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.

ఫుల్లీ బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.

అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

ఎయిర్‌టెల్ కస్టమర్లు

ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.

కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.

అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.

వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు '%ూూ=% 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

వీఐ కస్టమర్లు

మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.

అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.

ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.

ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌ల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.





# రోడ్డు ప్రమాదంలో నలుగురు డాక్టర్లు మృతి

**ముంబై-నవభూమి:** కన్నౌజ్: ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో.. నలుగురు డాక్టర్లుమృతిచెందారు. వారితో పాటు ఓ ల్యాబ్ టెక్నీషియన్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. సైఫాయిలో ఉన్న యూపీ మెడికల్ యూనివర్సిటీ డాక్టర్లు రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. అతివేగంతో వెళ్తున్న ఎస్‌యూవీ వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత అటుగా వస్తున్న ఓ ట్రక్కు ఆ వాహనాన్ని ఢీకొన్నట్లు ఎస్పీ అమిత్ కుమార్ తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో.. ఎస్‌యూవీ వాహనం డివైడర్‌ను ఢీకొని మరో లేన్‌లోకి వెళ్లింది. అప్పుడు ఆ లేన్‌లో వస్తున్న మరో వాహనం ఢీకొనడంతో నలుగురు డాక్టర్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ల్యాబ్ టెక్నీషియన్ కూడా స్పాట్‌లోనే చనిపోయాడు. డాక్టర్ల ప్రయాణిస్తున్న వాహనంలో ఉన్న ఓ పీజీ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. తిర్వాలోని అంబేద్కర్ మెడికల్ కాలేజీలో అతన్ని చేర్పించారు.మృతిచెందిన వారిలో డాక్టర్ అనిరుధ్ వర్మ, డాక్ర్ సంతోష్ కుమార్ మౌర్య, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ నర్‌దేవ్ ఉన్నారు. లక్నోలో ఓ పెళ్లికి హాజరై తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది

## 40 వేల కోట్ల ఆస్తిని త్యజించి.. బౌద్ధ సన్యాసిగా మారి!



**న్యూఢిల్లీ-నవభూమి:** కోట్ల కొద్దీ అస్తి. పైగా ఒక్కడే సంతానం. మరొకరెవరైనా అయితే విలాసవంతంగా ఉంటూ జీవితాన్ని ఆనందంగా గడపేస్తారు. కానీ వెన్ అజాన్ సిరిపన్నో తీరే వేరు. మలేషియాకు చెందిన బిలియనీర్ ఆనంద్ కృష్ణన్‌కు ఈయన ఏకైక సంతానం. అయినా కోట్ల ఆస్తిని త్యజించి బౌద్ధ సన్యాసిగా మారిపోయి బుద్ధుని బోధనలు ప్రచారం చేస్తూ సామాన్య జీవితం గడుపుతున్నాడు. ఏకేగా పిలిచే అతని తండ్రి ఆనంద్ కృష్ణన్ రూ.40 వేల కోట్ల ఆస్తితో మలేషియాలోనే మూడో అతి ధనవంతుడుగా పేరొందాడు. విదేశాల్లో చదువుకున్న అజాన్ 18 ఏండ్ల నుంచి ఆధ్యాత్మిక మార్గం వైపు అడుగులు వేశాడు. కుమారుడి మార్గాన్ని తండ్రి కూడా గౌరవించాడు. 18 ఏండ్ల వయసులో అతడి తల్లి కుటుంబానికి నివాళి అర్పించడానికి థాయ్‌లాండ్ వెళ్లాడు. అక్కడ తాత్కాలికంగా ప్రారంభమైన ప్రయాణం ఆయన జీవన గమనాన్ని నిర్దేశించింది. తర్వాత సన్యాసిగా మారి ఆధునిక సిద్ధార్థునిగా రూపాంతరం చెందాడు. మిగిలిన బౌద్ధ భిక్షువుల్లాగ ఆయన కూడా వారితో సామాన్య జీవితం గడుపుతూ బౌద్ధ, థాయ్ అటవీ సంప్రదాయ బోధనలు ప్రచారం చేస్తూ సాదాసీదాగా జీవిస్తున్నారు. బౌద్ధమత సూత్రాలలో కుటుంబ ప్రేమ ఒక్కటి కాబట్టి అప్పుడప్పుడు తన తండ్రిని కలిసి ఆయనతో కొంతకాలం గడుపుతారు.

## 16 ఏండ్లలోపు వారికి సోషల్‌మీడియా నిషేధం.. బిల్లును ఆమోదించిన ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ


**ముంబై-నవభూమి:** ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 16 ఏండ్ల




లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా నిషేధాన్ని విధిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ బిల్లుకు ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ ఇవాళ ఆమోద ముద్ర వేసింది.బిల్లును బుధవారం సభలో ప్రవేశపెట్టగా 102 మంది సభ్యులు అనుకూలంగా ఓటేశారు. మెజారిటీ పార్టీలన్నీ బిల్లుకు అనుకూలంగా ఓటెయ్యగా, 13 మంది సభ్యులు మాత్రం వ్యతిరేకించారు. ఇక సెనేట్‌లో ఆమోదం లభించిన వెంటనే బిల్లు చట్టరూపం దాల్చనుంది. ఆ వెంటనే సామాజిక మాధ్యమాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయనుంది. 16 ఏండ్ల లోపు పిల్లల సామాజిక మాధ్యమ ఖాతాలను నిరోధించడంలో వ్యవస్థాగతంగా విఫలమైతే సామాజిక మాధ్యమాలకు 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల వరకు జరిమానా విధిస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. అంటే మన భారత కరెన్సీ ప్రకారం రూ.273 కోట్లకు పైమాటే. ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, రెడిట్ తదితర మాధ్యమాలకు ఈ చట్టం వర్తించనుంది. కాగా, బిల్లు చట్ట రూపం దాల్చితే సోషల్ మీడియాపై నిషేధం విధించిన తొలి దేశంగా ఆస్ట్రేలియా రికార్డుకెక్కనుంది.

## గ్రహ శకలాల నుంచి భూమికి రక్ష

**లండన్-నవభూమి:** గ్రహశకలాలు భూమిని ఢీకొడితే సంభవించే



విపత్తును అంచనా వేయడం కూడా కష్టమే. అరుదుగా ఈ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నప్పటికీ ఈ ఊహనే ఆందోళన కలిగిస్తుంది. అత్యంత కచ్చితత్వంతో గ్రహశకలాల గమనాన్ని గుర్తించి, భూమికి ప్రమాదాన్ని దూరం చేసేందుకు స్పెయిన్‌లోని ముర్సియా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త ప్రొఫెసర్ బార్కో నొవిల్లో కొత్త ఆలోచనను ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలు రాయల్ ఆస్ట్రోనామికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. గ్రహశకలాల కక్ష్యను అత్యంత కచ్చితత్వంతో గుర్తించడం కోసం ప్రొఫెసర్ నొవిల్లో బుధగ్రహంపై ఒక ప్రయోగం చేశారు. సాధారణంగా ఏదైనా వస్తువు నుంచి కాంతి కిరణాలు నేరుగా మన కళ్ల మీద పడతాయి. దీంతో ఆ వస్తువు ఎక్కడ ఉంటే, అక్కడే ఉన్నట్టు మనకు కనిపిస్తుంది. ఎక్కడో దూరాన ఉండే గ్రహశకలాల విషయంలో ఇలా జరగదని, 'గురుత్వాకర్షణ విక్షేపం' వల్ల గ్రహశకలాలకు తాకిన కాంతి వంపు తిరుగుతుందని నొవిల్లో చెప్తున్నారు. కాబట్టి, గ్రహశకలాల కక్ష్యను గుర్తించేటప్పుడు గురుత్వాకర్షణ విక్షేపాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, తద్వారా కచ్చితంగా వాటి కక్ష్యను గుర్తించొచ్చని ప్రతిపాదించారు.

**గ్రహ శకలాలను అడ్డుకోవచ్చా?**

భూమిపైకి దూసుకొచ్చే గ్రహశకలాలను అడ్డుకునే సామర్థ్యం, సాంకేతికత ఇప్పటివరకు మనుషుల వద్ద లేదు. ఈ సామర్థ్యం కోసం నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్(డార్ట్) పేరుతో ఓ ప్రయోగం చేస్తున్నాయి. డైమోర్ఫోస్ అనే చిన్న గ్రహశకలాన్ని రీఫ్రిజిరేటర్ సైజులో ఉన్న ఒక వ్యోమనౌకతో ఢీకొట్టించడం ద్వారా దాని కక్ష్యను మార్చాలనేది ఈ ప్రయోగం లక్ష్యం. వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రయోగ ఫలితాలు తెలియనున్నాయి.

# ముఖ్యమంత్రి పదవి దక్కకపోతే.. ప్లాన్-బీని సిద్ధం చేసిన షిండే వర్గం..!



**ముంబై-నవభూమి:**మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈ అంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది.
ఓవైపు బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకున్న నేపథ్యంలో తమ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్‌కు ముఖ్యమంత్రి పదవిని అప్పగించాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు. మరోవైపు.. షిండే నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో తమ కూటమి గెలుపొందినందున ఏక్‌నాథ్ షిండే నే ముఖ్యమంత్రిగా కొనసాగించాలని శివసేన కార్యకర్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆసక్తికర విషయం ఒకటి ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. సీఎం పదవి దక్కని పక్షంలో షిండే వర్గం ప్లాబ్-బీని సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది.ఏక్‌నాథ్ షిండేని ముఖ్యమంత్రిని చేయకపోతే.. హోంశాఖ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు సమాచారం. మంగళవారం అర్ధరాత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో షిండే వర్గం నేతలు జరిపిన సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రస్తావించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. దీంతోపాటు మరికొన్ని వార్తలు కూడా ప్రచారంలో ఉన్నాయి.

**షిండేకు కేంద్రమంత్రి పదవి?**

రెండు రోజుల క్రితం దేవేంద్ర ఫడ్నవీస్‌కు జాతీయ స్థాయిలో కీలక పదవి వస్తుందని ప్రచారం జరిగింది. తాజాగా మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రిని చేసి ఏక్‌నాథ్ షిండేను కేంద్రమంత్రిగా, ఆయన కుమారుడు శ్రీకాంత్ షిండేను మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. మరొక ఉప ముఖ్యమంత్రిగా అజిత్ పవార్‌ను ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ఫార్ములా ద్వారా మూడు పార్టీలనూ ఆకర్షించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని అంటున్నారు. ఇది షిండే గౌరవాన్ని తక్కువ చేయదని, ఈ విషయం తేలికగా పరిష్కారమవుతుందని బీజేపీ భావిస్తున్నది. అయితే షిండే ముఖ్యమంత్రి కావాలని శివసేన నేతలు గట్టిగా ఒత్తిడి తెస్తున్నారని కూడా చెబుతున్నారు.
కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టేవరకూ ఆపద్ధర్మంగా కొనసాగాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ షిండేను కోరారు.

# ఆర్బీఐ ప్లాన్ సక్సెస్.. ఈ డిపాజిట్లు పెరిగాయన్న నివేదిక



**ముంబై-నవభూమి:**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటివల నివేదిక గుడ్ న్యూస్ తెలిపింది. గణాంకాల ప్రకారం రాబడిని అందించే టర్మ్ డిపాజిట్లు, (కరెంట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా)ల కంటే వృద్ధిని అధిగమించాయని వెల్లడించింది. ఈ క్రమంలో మొత్తం డిపాజిట్లలో ఈ వాటా సెప్టెంబర్ 2024లో 59.8% నుంచి 61.4%కి పెరగడం విశేషం. భారతీయ రిజర్వ్ బ్యాంక్ త్రైమాసిక 'బేసిక్ స్టాటిస్టికల్ రిటర్న్' నివేదికను విడుదల చేసిన క్రమంలో ప్రకటించింది.

మొత్తం డిపాజిట్లలో

అయితే ఈ ఏడాది మధ్యలో ద్రవ్యోల్బణం గణాంకాలు తగ్గినప్పటికీ, ఆర్‌బీఐ పాలసీ రేటులో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. దీంతో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఎక్కువగానే ఉన్నాయి. దీంతో RBI చేసిన ప్లాన్ పని చేసిందని నిపుణులు అంటున్నారు. మెరుగైన వడ్డీరేట్ల కారణంగా బ్యాంకుల్లోని మొత్తం డిపాజిట్లలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల వాటా ఏడాది క్రితంతో పోలిస్తే 61 శాతానికి పైగా పెరిగింది. ఫిబ్రవరి 2023 నుంచి వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు.
దీంతో రెపో రేటు 6.50 శాతంగా ఉంది. అధిక రెపో రేటు కారణంగా, బ్యాంకులు గృహ రుణాలు, ఇతర రిటైల్ రుణాల వడ్డీ రేట్లు పెరిగాయి. కానీ బ్యాంకు డిపాజిట్లను పెంచడానికి, బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి పథకాలను పెంచాయి. దీంతో ద్రవ్యోల్బణం సమయంలో అనేక మంది తక్కువ ఖర్చు చేసి, ఎక్కువ పొదుపు చేశారు.

డిపాజిట్ల గణాంకాలు

డేటా ప్రకారం సెప్టెంబర్ 2024లో వార్షిక ప్రాతిపదికన బ్యాంక్ డిపాజిట్ వృద్ధి 11.7 శాతంగా ఉంది. ఇది దాదాపు గత త్రైమాసికంతో సమానం. జనాభాలోని అన్ని వర్గాల డిపాజిట్లలో (గ్రామీణ/సెమీ-అర్బన్/అర్బన్/మెట్రోపాలిటన్) రెండంకెల వార్షిక వృద్ధి నమోదైంది. 2024-25 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో, మెట్రోపాలిటన్ నగరాల్లో ఉన్న శాఖలు మొత్తం డిపాజిట్లలో 66.5 శాతం పెరుగుదలను అందించాయి. మొత్తం డిపాజిట్లలో వీరి వాటా 54.7 శాతంగా ఉంది.

**సీనియర్ సిటిజన్ల వాటా**

ప్రకారం మొత్తం డిపాజిట్లలో 51.4 శాతంలో మహిళా డిపాజిటర్లు వ్యక్తిగత డిపాజిట్లు 40 శాతం కలిగి ఉన్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో డిపాజిట్ వృద్ధి సెప్టెంబర్ 2024లో వార్షిక ప్రాతిపదికన 9 శాతం పెరిగింది. ఇది జూన్ 2024లో 8.1 శాతంగా ఉంది. ఇతర బ్యాంకు గ్రూపుల్లో ఇది 15 శాతం లోపే ఉంది. సీనియర్ సిటిజన్ల డిపాజిట్ల వాటా సెప్టెంబర్ 2024లో 20.1 శాతానికి పెరిగింది. ఇది ఏడాది క్రితం 19.7 శాతంగా ఉంది.

**బ్యాంకు రుణాలు కూడా..**

షెడ్యూల్డ్ బ్యాంకుల బకాయి రుణాలపై రెండవ ప్రకారం బ్యాంక్ క్రెడిట్ వృద్ధి మార్చి 2024లో 15.3 శాతం నుంచి సెప్టెంబర్ 2024లో వార్షిక ప్రాతిపదికన 12.6 శాతానికి తగ్గింది. బ్యాంకుల మెట్రోపాలిటన్ శాఖల రుణాల వాటా 60.6 శాతంగా ఉంది. ఈ శాఖలు 11.6 శాతం తక్కువ వృద్ధిని నమోదు చేశాయి. వ్యవసాయం, పరిశ్రమలు, గృహాలు, వ్యక్తిగత (హౌసింగ్‌యేతర) రుణాలలో ఆర్‌ఆర్‌బియేతర షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల రుణాల వాటా వరుసగా 11.5 శాతం, 23.7 శాతం, 16.5 శాతం, 14.9 శాతంగా ఉన్నాయి.

## ఢిల్లీలో తీవ్రంగానే గాలి కాలుష్యం.. రాజధానిని కమ్మేసిన పొగమంచు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత కొద్దిమేర తగ్గింది. ఇటీవలే కాలంలో ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 400కి పైనే నమోదైన విషయం తెలిసిందే. తాజాగా గాలి నాణ్యత సూచీ 300 నుంచి 400 మధ్యే నమోదవుతోంది. అయినప్పటికీ తీవ్రమైన కేటగిరీలోనే ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. బుధవారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 301గా రికార్డైంది.లోధి రోడ్‌లో 254, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 298, ఓఖ్లా ఫేజ్‌లో 298, డీటీయూలో 250, పూసాలో 281గా నాలి నాణ్యత సూచీ నమోదైంది. కొన్ని స్టేషన్లలో ఏక్యూఐ లెవల్స్ తీవ్రమైన విభాగంలో నమోదయ్యాయి. అశోక్ విహార్‌లో 316, ఆనంద్ విహార్‌లో 311, ఐటీవో ప్రాంతంలో 316, వజీర్‌పూర్‌లో 331, వివేక్ విహార్‌లో 318, షాదీపూర్‌లో 375గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## అంతరిక్షంలో 'ఏఐ ల్యాబ్'



**న్యూఢిల్లీ-నవభూమి:** అంతరిక్షంలో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ల్యాబ్‌ను ఏర్పాటు చేయబోతు న్నట్టు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ ప్రకటించింది. దీనిని వచ్చే నెలలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా ప్రయోగినస్తున్నట్టు 'టేక్‌మి2స్పేస్' స్టార్టప్ కంపెనీ మంగళవారం తెలిపింది. ఆర్బిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టెక్నాలజీ డిమాన్‌స్ట్రేటర్.. అంతరిక్షంలో భారతదేశపు మొట్టమొదటి ఏఐ ల్యాబ్‌గా కంపెనీ పేర్కొన్నది. కక్ష్యలో రియల్-టైమ్ డాటా ప్రాసెసింగ్, అంతరిక్ష పరిశోధనను మరింతగా అందుబాటులోకి తీసుకురావటం 'ఏఐ ల్యాబ్' ముఖ్య ఉద్దేశంగా తెలిపింది. శాటిలైట్స్ పంపే డాటాను..అంతరిక్షంలోనే ఏఐ ల్యాబ్ ప్రాసెస్ చేస్తుందని కంపెనీ సీఈవో చెప్పారు.

### హెూటల్ గదిలో గర్ల్‌ఫ్రెండ్‌ను హత్య చేసి..

# ఓ రోజు ఆ రూమ్‌లోనే గడిపాడు



**బెంగుళూరు-నవభూమి:** 19 ఏళ్ల అస్సాం అమ్మాయి మాయా గగోయ్.. బెంగుళూరులోని సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో హత్యకు( గురైంది. శనివారం ఆమె తన బాయ్‌ఫ్రెండ్‌తో ఆ రూమ్‌లోకి వెళ్లింది. కానీ మూడు రోజుల తర్వాత ఆ రూమ్ నుంచి ఆమె మృతదేహాన్ని వెలికితీశారు పోలీసులు. రూమ్‌ను బుక్ చేసుకోవడానికి ముందే, ఆమె బాయ్‌ఫ్రెండ్ హత్యకు ప్లాన్ చేసి ఉంటారని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఆ ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నారు. కుళ్లిన మాయా గగోయ్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆరవ్ హర్ని ఆ రూమ్‌ను బుక్ చేశాడు. నవంబర్ 23వ తేదీన మధ్యాహ్నం 12.30 నిమిషాలకు అపార్ట్‌మెంట్‌లోకి ఎంటరైనట్లు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా తెలిసింది. ఆ తర్వాత మంగళవారం ఉదయం 8.30 నిమిషాలకు హర్ని రూమ్ నుంచి ఒక్కడే వెళ్లిపోయాడు.
పోలీసుల కథనం ప్రకారం.. మాయా గగోయ్‌ని సోమవారం హర్ని కత్తితో పొడిచి చంపాడు. ఇందిరానగర్ ఏరియాలో ఉన్న రెంట్ అపార్ట్‌మెంట్‌లో ఈ ఘటన జరిగింది. మాయాను హత్య చేసిన తర్వాత ఓ రోజు ఆమె శరీరంతోనే హర్ని ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దుప్పట్లు, మెత్తలపై రక్తం మరకలు ఉన్నట్లు తెలిసింది. పసుపు రంగు నైలాన్ తాడును కూడా రూమ్‌లో గుర్తించారు. రూమ్‌లో దొరికిన డాకుమెంట్ల ఆధారంగా ఆమె పేరును మాయా గగోయ్ అని తెలుసుకున్నారు. ఆమె వయసు 19 ఏళ్లు. ఆమె శరీరంపై చాలా గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఆమె ఛాతిపై పొడిచిన గాయం కూడా ఉన్నది. తలపై కూడా గాయాలు ఉన్నట్లు డీసీపీ దేవరాజ్ తెలిపారు.
అనుమానిత వ్యక్తి కేరళకు చెందినట్లు తెలుస్తోంది. అపార్ట్‌మెంట్ నుంచి వెళ్లిన తర్వాత అతను తన మొబైల్ ఫోన్‌ను స్విచాఫ్ చేశాడు. నవంబర్ 23 నుంచి 26 వరకు సర్వీసు అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ వెళ్లినట్లు ఆధారాలు లేవు. తనతో పాటు కత్తి తెచ్చుకున్న నిందితుడు.. రూమ్‌కు వచ్చాక నైలాన్ రోప్‌ను ఆర్డర్ చేశాడు. చెడు వాసన వస్తున్నట్లు పోలీసులకు ఫోన్ కాల్ వచ్చిన తర్వాత ఆ రూమ్‌కు పోలీసులు వెళ్లారు. డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు రంగంలోకి దిగారు. హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లో ఉన్న ఓ ప్రైవేటు సంస్థలో మాయా గగోయ్ కౌన్సిలర్‌గా చేస్తోంది. పోలీసులు మర్డర్ కేసు నమోదు చేశారు. మాయా గగోయ్ సోదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అనుమానితుల కోసం గాలిస్తున్నారు.

# ఏపీ, తమిళనాడులో 'ఫెంగల్' బీభత్సం..! తుఫానుకు ఎవరు పెట్టారో తెలుసా..?



**చెన్నై-నవభూమి:**హిందు మహాసముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం తుఫానుగా మారింది. ఉత్తర, వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. తుఫాను ప్రభావంతో ఏపీతో పాటు తమిళనాడులోని పలు జిల్లాల్లో మూడురోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నాయి. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. నెల్లూరు జిల్లాలో మంగళవారం నుంచి కుండపోత వర్షం పడుతున్నది. సముద్రతీరం వెంట భారీగా గాలులు వీస్తున్నాయి. ఈ క్రమంలో అన్ని పోర్టుల్లోనూ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడువ్యాప్తంగా భారీ వర్షాలుపడుతున్నాయి. కడలూరు, మైలాడుదురై, తిరువారూర్‌లో అతిభారీలు కురుస్తున్నాయి. తుఫాను నేపథ్యంలో చెన్నైతో సహా తొమ్మిది జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. నాగపట్నం జిల్లాలో వానలకు పలు ప్రాంతాలు నీటమునిగాయి.
రాబోయే మరో 48 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక తుఫానుకు 'ఫెంగల్'గా నామకరణం చేశారు. ఇది ఉత్తర హిందు మహాసముద్రంలో మూడో తుఫాను కాగా.. రెండో తీవ్రమైన తుఫాను. ఉత్తర హిందూ మహాసముద్రంలోని తుఫానులకు ప్రపంచ వాతావరణ సంస్థ యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కమిషన్ ఫర్ ఆసియా అండ్ పసిఫిక్ ప్యానెల్‌లోని సభ్య దేశాలు పేరు పెట్టాయి. ఈ ప్యానెల్‌లో భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మయన్మార్, ఒమన్, పాకిస్తాన్, ఖతార్, సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యెమెన్ ఉన్నాయి. ఈ తుఫానులకు పేరు పెట్టే సాంప్రదాయాన్ని అమెరికా మొదలుపెట్టింది. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తూ వస్తున్నారు. వేర్వేరు తుఫానులు వచ్చిన సమయంలో సులభంగా గుర్తించడంతో పాటు వాతావరణశాఖవేత్తలు, మీడియా ప్రజలకు సమాచారాన్ని సమర్థవంతంగా అందించడంతో పాటు హెచ్చరికలు చేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఏర్పడే తుఫాన్లకు పేర్లు పెట్టే పెట్టేందుకు ఏప్రిల్ 2020లో 13 దేశాలు గ్రూప్‌గా ఏర్పాటయ్యాయి. సభ్య దేశాలు ఆయా దేశాలు తమ సంస్కృతికి అనుగుణంగా పేర్లను ప్రతిపాదిస్తుంటాయి. ఇప్పటి వరకు 169 పేర్లతో జాబితాను సిద్ధం చేశారు. పేర్లు వీలైనంత వరకు చిన్నగా ఉండాలి.. అదే సమయంలో ఒక దేశ సంస్కృతితో ఎట్టి పరిస్థితుల్లోనూ ముడిపడి ఉండకుండా చూడాల్సి ఉంటుంది. అలాగే, పెడర్థాలు వచ్చేలా ఉండకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఒకసారి ఒక తుఫానుకు పేరును పెట్టాక.. మళ్లీ ఆ పేరును మళ్లీ ఉపయోగించరు. తాజాగా బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుకు 'ఫెంగల్'గా నామకరణం చేశారు. ఈ పేరును సౌదీ అరేబియా ప్రతిపాదించింది. మళ్లీ ఏదైనా తుఫాను వస్తే శ్రీలంక సూచించిన పేరు 'శక్తి' పేరు పెట్టనున్నారు.

## రిలీజ్‌కు ముందే 'పుష్ప 2' హవా.. బుక్ మై షోలో 1 మిలియన్ ఇంట్రెస్ట్స్




వరల్డ్ వైడ్‌గా మరో 8 రోజుల్లో పుష్ప గాడి హవా మొదలు కానున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎక్కడ చూసిన 'పుష్ప ది రూల్' పేరే వినిపిస్తోంది. విడుదలకు ఇంకా 8 రోజులే ఉండడంతో పెండింగ్ పనులు కంప్లీట్ చేస్తుంది టీం. ఇదిలావుంటే ఈ సినిమా బుక్ మై షోలో అరుదైన రికార్డును సాధించింది. విడుదలకు ముందే ఈ చిత్రం బుక్ మై షోలో 1 మిలియన్ ఇంట్రెస్ట్‌లను సాధించింది. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్‌లో ప్రకటించింది. మరోవైపు పేటీఎంలో కూడా 1.3 మిలియన్ ఇంట్రెస్ట్‌లను సాధించింది ఈ చిత్రం. ఇక బుక్ మై షోలో ఇప్పటివరకు 1 మిలియన్ ఇంట్రెస్ట్‌లను క్రాస్ చేసిన సినిమాలను చూసుకుంటే కన్నడ నుంచి వచ్చిన కేజీఎఫ్ 2.. 2.1 మిలియన్ ఇంట్రెస్ట్‌లతో మొదటి స్థానంలో ఉంది. దీని తర్వాత అజిత్ నటించిన వలిమై చిత్రం 2.1 మిలియన్ ఇంట్రెస్ట్‌లను దక్కించుకుంది. ఆర్ఆర్ఆర్ 1.75 మిలియన్, బాహుబలి 1.1 మిలియన్ ఇంట్రెస్ట్‌లను దక్కించుకున్నాయి. అయితే పుష్ప విడుదలకు ఇంకా వారం రోజులు ఉండడంతో ఆర్ఆర్ఆర్ సినిమాను దాటబోతున్నట్లు తెలుస్తుంది.

నవచిత్ర



## మరో స్టార్ హీరోకి జోడీగా శ్రీలీల



పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్‌తో కలిసి కిస్సిక్ ఐటెం సాంగ్‌కి డాన్స్ చేసిన ముద్దుగుమ్మ శ్రీలీల ప్రస్తుతం దేశం మొత్తం ఊపేస్తోంది. రెండు రోజుల్లోనే ఏకంగా 50 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకున్న కిస్సిక్ పాటతో శ్రీలీల ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మారి పోయింది. ప్రస్తుతం శ్రీలీల టాలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. కోలీవుడ్‌లో తాజాగా ఈమె కొత్త సినిమాకు కమిట్ అయింది. ఇటీవల విడుదల అయిన అమరన్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా నిలిచిన శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర దర్శకత్వంలో ఒక భారీ సినిమా రూపొందబోతున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆ సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. శివ కార్తికేయన్ 'అమరన్' సినిమాతో ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరాడు. నాలుగో వారంలోనూ సినిమా భారీ వసూళ్లు సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో శివ కార్తికేయన్ క్రేజ్ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. తమిళనాట స్టార్ హీరోల సరసన నిలిచిన శివ కార్తికేయన్ ప్రస్తుతం మురుగదాస్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యిందని సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో సుధా కొంగర దర్శకత్వంలో ఒక ఛారిత్రాత్మక నేపథ్యంలోని సినిమాను శివ కార్తికేయన్ చేయబోతున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేయడం జరిగిందని తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో వచ్చిన శ్రీలీల కాస్త బ్రేక్ తీసుకుంది. పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా మళ్లీ పుంజుకుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న సినిమాల్లో శ్రీలీలకు ఛాన్స్ దక్కింది. ఇప్పుడు అమరన్ స్టార్‌తో శ్రీలీలకు ఛాన్స్ దక్కడంతో ఆమె స్థాయి మరింతగా పెరిగినట్లు అయింది. ముందు ముందు ఈ అమ్మడు మరిన్ని టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ ఏడాది కాస్త జోరు తగ్గించిన శ్రీలీల వచ్చే ఏడాది అర డజను సినిమాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయట.

ప్రస్తుతం శ్రీలీలకు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఈ అమ్మడు కమిట్ కాకుండా తక్కువ సినిమాలను మాత్రమే చేస్తుంది. ఒక వైపు చదువుకుంటూ మరో వైపు సినిమాలు చేస్తోందట. చదువు కోసం ఇటీవల కొన్ని సినిమా ఆఫర్లను తిరస్కరించిందనే వార్తలు వచ్చాయి. మొత్తానికి శ్రీలీల జోరు వచ్చే ఏడాది ఓ రేంజ్‌లో ఉండబోతుంది అనేందుకు సాక్ష్యంగా కిస్సిక్ పాట ఉండబోతుందని ఆమె ఫ్యాన్స్‌తో పాటు సినీ వర్గాల వారు, విశ్లేషకులు అభిప్రాయం

## ఇమాన్వి.. ప్రభాస్ కోసం కాస్ట్లీ కండిషన్స్!



దర్శకులు మాత్రం ఆయనతో చేస్తోన్న సినిమా షూటింగ్స్ మొదలెట్టేస్తున్నారు. ప్రభాస్ లేని సన్నివేశాలని ముందుగా తెరకెక్కించే పనిలో పడ్డారు. డార్లింగ్ ప్రభాస్ వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న సంగతి అందరికి తెలిసిందే. బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తూ ఉండటం వలన ఏ సినిమాకి ఎప్పుడు డేట్స్ కేటాయిస్తారనేది క్లారిటీ లేదు. అయితే దర్శకులు మాత్రం ఆయనతో చేస్తోన్న సినిమా షూటింగ్స్ మొదలెట్టేస్తున్నారు. ప్రభాస్ లేని సన్నివేశాలని ముందుగా తెరకెక్కించే పనిలో పడ్డారు. హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ' అనే మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ నెల రోజుల క్రితమే హను మొదలుపెట్టారు. తమిళనాడులో కీలక సన్నివేశాలు షూట్ చేశారు. ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ అనే కొత్త అమ్మాయి హీరోయిన్ గా నటిస్తోంది. ఆమెకిదే మొదటి చిత్రం. హీరోయిన్ గా అరంగేట్రంతోనే ప్రభాస్ తో జతకట్టే ఛాన్స్ ని ఇమాన్వి సొంతం చేసుకుంది. అయితే అన్ని రకాల స్క్రీన్ టెస్ట్స్ చేసిన తర్వాత సినిమాలోని పాత్రకి ఆమె కరెక్ట్ గా సరిపోతుందని డిసైడ్ అయ్యి హను రాఘవపూడి ఇమాన్విని ఎంపిక చేసారని సమాచారం. ఇదిలా ఉంటే ప్రభాస్ 2025 సంక్రాంతి ఫెస్టివల్ తర్వాత ఈ మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉందంట. అప్పుడు కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేయనున్నట్లు టాక్. ఇదిలా ఉంటే 'ఫౌజీ' మూవీ కోసం ఇమాన్వితో మైత్రీ మూవీ మేకర్స్ ఏడాది డేట్స్ కోసం అగ్రిమెంట్ చేసుకున్నారంట. ఈ ఏడాది కాలంలో ఎప్పుడు షూటింగ్ ఉన్న వెంటనే వచ్చేలా ఆమెతో ఒప్పంతం చేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అమెరికాలో ఉంటున్న ఇమాన్వి షూటింగ్ లో రావడానికి బిజినెస్ క్లాస్ జర్నీ, 5స్టార్ హెూటల్ విడిది ఏర్పాటు చేయబోతున్నారంట. ప్రభాస్ ఎప్పుడు డేట్స్ అడ్జస్ట్ చేస్తే అప్పుడు ఆమె షూటింగ్ కి రావాలని ఇమాన్వికి సూచించారని తెలుస్తోంది. పాన్ ఇండియా మూవీ అది కూడా ప్రభాస్ లాంటి నెంబర్ వన్ స్టార్ తో జోడీగా మొదటి చిత్రమే చేసే అవకాశం అంటే సామాన్య విషయం కాదు. ఈ అదృష్టం ఇమాన్వికి దక్కింది. అందుకే 'ఫౌజీ' తర్వాత తన కెరియర్ కూడా కంప్లీట్ గా మారిపోతుందని ఇమాన్వి భావిస్తోంది. అందుకే బల్క్ కాల్ షీట్స్ ని ఈ సినిమా కోసం కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఫౌజీ మూవీ హిట్ అయితే కచ్చితంగా తెలుగు, హిందీ భాషలలో ఆమె పేరు ప్రముఖంగా వినిపించే ఛాన్స్ ఉంది. అలాగే వరుస అవకాశాలు కూడా రావొచ్చని సినీ విశ్లేషకులు అంటున్నారు.

## నయనతార విషయంలో ధనుష్ అస్సలు తగ్గేదే లే..


లేడీ సూపర్ స్టార్ నయనతార, ఆమె భర్త దర్శకుడు విఘ్నేశ్ శివన్‌పై కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ దావా వేశారు. రీసెంట్‌గా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' విజువల్స్‌ను వాడుకోవడంపై ఆయన నిర్మాణసంస్థ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. నయనతార, విఘ్నేశ్ శివన్‌లతో పాటు వారి నిర్మాణ సంస్థ అయిన రౌడీ పిక్చర్స్‌పై కూడా ధనుష్ దావా వేశారు. బుధవారం ఈ పిటిషన్‌ను పరిశీలించిన మద్రాస్ ధర్మాసనం.. ఈ కేసుపై విచారణకు అంగీకరించింది. దీంతో ఈ విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఇటీవల ఇదే డాక్యుమెంటరీ విషయమై ధనుష్‌కు సోషల్ మీడియా వేదికగా నయనతార బహిరంగ లేఖ రాసిన విషయం తెలిసిందే. ధనుష్ వ్యక్తిత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆమె తీవ్ర విమర్శలు చేశారు. 'ఫ్యాన్స్‌కి సినిమా వేదికలపై నీతులు చెప్పే నీకు.. మిగతా తోటి ఆర్టిస్ట్‌తో ఎలా నడుచుకోవాలో తెలీదా' అంటూ మండిపడ్డారు. 2015లో 'నానుమ్ రౌడీ ధాన్' (నేను రౌడీనే) అనే చిత్రాన్ని నయనతార, విజయ్ సేతుపతి జంటగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో హీరో ధనుష్ నిర్మించారు. ఈ సినిమాతోనే ప్రేమలో పడ్డ నయనతార, విగ్నేశ్ ఘనంగా పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ పెళ్లిని డాక్యుమెంటరీగా చిత్రీకరించి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల చేయాలని నయనతార ఎంతో ఆశపడినప్పటికీ తీవ్ర ఆలస్యం అవుతూ వచ్చింది. దీనికి ప్రధాన కారణం ధనుష్ అని తెలుస్తోంది. ఈ డాక్యుమెంటరీలో నయనతార జీవితంలో ఎంతో ప్రధానమైన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్స్, లిరిక్స్ వాడుకునేందుకు ధనుష్ నిరాకరించాడు. అలాగే ఈ డాక్యుమెంటరీ ట్రైలర్‌లో సినిమాలోని 3 సెకన్ల విజువల్స్ వాడుకున్నందుకు ధనుష్ రూ. 10 కోట్లు డిమాండ్ చేసినట్లుగా నయనతార తన లేఖలో పేర్కొంటూ ధనుష్‌పై ఫైర్ అయ్యింది. అంతే అప్పటి నుండి ఈ డాక్యుమెంటరీ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.





## సిద్దు, అదితీ మళ్లీ పెళ్లి..!



రెండు నెలల క్రితం హీరో సిద్దార్థ్, హీరోయిన్ అదితీ రావు హైదరిల వివాహం జరిగిన విషయం తెల్సిందే. మహా సముద్రం సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరు ఒక్కటి అయ్యారు. ఇద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారింది. ఇద్దరి కుటుంబ సభ్యుల అంగీకారంతో పెళ్లి పీటలు ఎక్కరు. దాదాపు రెండు మూడు సంవత్సరాల పాటు వీరి ప్రేమ విషయం గురించి మీడియాలో రకరకాలుగా పుకార్లు షికార్లు చేశాయి. చివరకు ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, పెళ్లి చేసుకోబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించి, ఆ వెంటనే పెళ్లి చేసుకున్నారు. వీరి వివాహం సెప్టెంబర్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తిలో ఉండే 400 ఏళ్ల చరిత్ర ఉన్న రంగనాథ స్వామి దేవాలయంలో జరిగింది. సామ్ సిద్దార్థ్, అదితీ రావు హైదరిల వివాహ మరోసారి జరిగింది. అప్పుడు కేవలం అతి కొద్ది మంది బంధు మిత్రుల సమక్షంలో జరిగిన వీరి పెళ్లి ఇప్పుడు చాలా వైభంగా రాజస్థాన్‌లోని ఒక రిసార్ట్‌లో వైభవంగా జరిగింది. ఈసారి డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న వీరిద్దరు ఫోటోలను షేర్ చేసుకున్నారు. అదితీ రావు హైదరి షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పెళ్లి ఎప్పుడు జరిగింది అనే విషయంలో క్లారిటీ ఇవ్వలేదు, కానీ ఇటీవలే పెళ్లి జరిగిందని మాత్రం ఆమె సన్నిహితుల ద్వారా తెలుస్తోంది. డెస్టినేషన్ వెడ్డింగ్‌కి పలువురు ప్రముఖులు బంధు మిత్రులు హాజరు అయ్యారు. మరోసారి సిద్దార్థ్, అదితీ రావు హైదరి పెళ్లి విషయమై మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ వీరి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇటీవల సిద్దార్థ్ ఒక సినిమా ఈవెంట్ లో మాట్లాడుతూ తనకు ఒక దేవత భార్యగా లభించింది అంటూ అదితీ రావు పై కామెంట్స్ చేశాడు. ఆమె భార్యగా లభించడం తన అదృష్టం అన్నట్లుగా సిద్దు మాట్లాడాడు. గతంలో వివాహం అయిన సిద్దు విడాకులు తీసుకుని అదితిని వివాహం చేసుకున్నారు. సుదీర్ఘ కాలంగా హీరోగా కొనసాగుతున్న సిద్దు ఇప్పటికీ తమిళ్‌లో వరుసగా సినిమాలు చేస్తూనే ఉన్నాడు. ఇక అదితీ రావు హైదరి తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి అయినా బాలీవుడ్‌లో సినిమాలు చేసింది. కోలీవుడ్, టాలీవుడ్‌లోనూ ఈమె నుంచి పలు సినిమాలు వచ్చిన విషయం తెల్సిందే. చాలా పద్దతి అయిన పాత్రలను చేయడం ద్వారా అదితి రావు అంటే అందరికీ చాలా గౌరవం అనడంలో సందేహం లేదు. అందుకే సిద్దార్థ్‌తో ఆమె పెళ్లి జరిగినప్పుడు మీడియాలో ప్రముఖంగా చర్చ జరిగింది. ఇప్పుడు మరోసారి ఆమె పెళ్లి ఫోటోలు షేర్ చేయడంతో ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ చాలా మంది ఆమెను అభినందిస్తూ ఉన్నారు.

## 28 బంతుల్లో సెంచరీ.. ఉర్విల్ పటేల్ రికార్డు



**ఇండోర్-నవభూమి:** గుజరాత్ వికెట్ కీపర్ ఉర్విల్ పటేల్(.. టీ20ల్లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అతి వేగంగా సెంచరీ కొట్టాడు. త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 28 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. ఏ-లిస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ కొట్టిన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత క్రికెటర్లలో రెండవ వ్యక్తిగా నిలిచాడు. గతంలో రిషబ్ పంత్ దేశవాళీ టీ20 క్రికెట్‌లో ఫాస్ట్‌గా సెంచరీ చేశాడు. 2018లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను సెంచరీ సాధించాడు. ఇప్పటి వరకు టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ 27 బంతుల్లో నమోదు అయ్యింది. ఇస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్.. 27 బంతుల్లో సైప్రస్‌పై స్కోర్ చేశాడు. ఉర్విల్ పటేల్ తన ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. 35 బంతుల్లో 113 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. కేవలం 10.2 బంతుల్లోనే గుజరాత్ చేజింగ్‌ను పూర్తి చేసింది. రెండు రోజుల క్రితం జరిగిన ఐపీఎల్ వేలంలో ఉర్విల్ పటేల్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. గత ఏడాది కూడా ఉర్విల్ ఓ సెంచరీ చేశాడు. విజయ్ హజారే ట్రోఫీ లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 41 బంతుల్లోనే సెంచరీ పూర్తి

## టెస్టు బౌలర్లలో బుమ్రాకు టాప్ ర్యాంక్..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐసీసీ తాజా ర్యాంకులను రిలీజ్ చేసింది. ఫాస్ట్ బౌలర్ బుమ్రా.. ఐసీసీ మెన్స్ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ కొట్టేశాడు. నెంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో.. బుమ్రా కీలకమైన 8 వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఆ మ్యాచ్‌లో ఇండియా 295 రన్స్ తేడాతో విజయం సాధించింది. అయితే బౌలర్ల ర్యాంకింగ్స్ జాబితాలో.. కగిసో రబడ, జోష్ హేజిల్‌వుడ్‌ను దాటేశాడు బుమ్రా. ఈ ఏడాది ఫిబ్రవరిలో.. ఇంగ్లండ్‌పై 9 వికెట్లు తీసి మెన్స్ బౌలింగ్‌లో టాప్ ర్యాంక్ సాధించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో కూడా మేటి ప్రదర్శన ఇచ్చాడు. అయితే రబడ అతన్ని ఓవర్‌టేక్ చేసినా.. మళ్లీ పెర్త్ మ్యాచ్‌తో బుమ్రా అగ్రస్థానానికి చేరుకున్నాడు. టెస్టు బౌలర్ల జాబితాలో మొహమ్మద్ సిరాజ్ ప్రస్తుతం 25వ స్థానంలో ఉన్నాడు. టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో సెంచరీ హీరో జైస్వాల్ రెండో స్థానంలో నిలుచున్నాడు. పెర్త్ మ్యాచ్‌లో 161 రన్స్ స్కోర్ చేసిన అతను కీలకమైన పాయింట్లు సాధించి ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. జైస్వాల్ 825 పాయింట్లతో కెరీర్ బెస్ట్‌గా నిలిచాడు. రూట్ కన్నా 78 పాయింట్లు వెనుకబడి ఉన్నాడతను. పెర్త్ మ్యాచ్‌లో 89 రన్స్ స్కోర్ చేసిన ట్రావిస్ హెడ్ బ్యాటింగ్‌లో 10వ స్థానంలో నిలిచాడు. ఇక భారత సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. టెస్టుల్లో 30వ సెంచరీ చేసిన

నవక్రీడ

## బెంగళూరును వీడిన మహ్మద్ సిరాజ్.. భావోద్వేగానికి గురైన హైదరాబాదీ బౌలర్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సోమవారంతో ముగిసింది. చాలా వరకు జట్లు కొత్త వారిని తీసుకునేందుకు ఆసక్తి చూపించాయి. ఈ క్రమంలో పాత వారిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదు. హైదరాబాదీ స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదు. రైట్ టు మ్యాచ్ ని సైతం ఉపయోగించుకునేందుకు ఇంట్రెస్ట్ చూపించలేదు. ఈ దాంతో ఏడేళ్ల అనంతరం మహ్మద్ సిరాజ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును వీడాల్సి వచ్చింది. ఈ క్రమంలో మహ్మద్ సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ని పెట్టాడు. ఈ సందర్భంగా తన మనసులోని భావాలను వ్యక్తం చేశాడు. ఆర్‌సీబీ తన హృదయానికి దగ్గరైందని.. ఈ ప్రయాణం ఓ అసాధారణ అనుభవం కంటే తక్కువ కాదని పేర్కొన్నాడు. తాను తొలిసారిగా ఆర్‌సీబీ జెర్సీని ధరించిన రోజు.. తాము ఇంత దగ్గరవుతామని ఎప్పుడూ అనుకోలేదని.. ఆర్సీబీ జెర్సీ ధరించి వేసిన మొదటి బంతి, తీసిన ప్రతి వికెట్, ఆడిన ప్రతి మ్యాచ్, మీతో గడిపిన ప్రతిక్షణం, ఈ ప్రయాణం అసాధారణ అనుభవం కంటే తక్కువ కాదు.. ఇందులో హెచ్చుతగ్గులున్నాయి కానీ.. ఒక విషయం స్థిరంగా ఉందని.. అది తిరుగులేని మద్దతు అంటూ స్పందించాడు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**